# సూర్య


నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

మంగళవారం 15 జులై 2025

పేజీలు 13


# పలమనేరు మునిసిపాలిటా మజాకా!..

**చిత్తూరు బ్యూరో మేజర్ న్యూస్:** చిత్తూరు జిల్లా పలమనేరు పురపాలక సంఘ కార్యాలయంలో అవినీతి నీడలో కూరుకు పోయింది ఈ కార్యాలయంలో అవసరమైన పనుల కోసం వచ్చే ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేసి ప్రజలకు ఏ పని జరగాలన్న వారి పనుల బట్టి పనులకు సంబంధించిన కార్యాలయంలో సెక్షన్ల బట్టి రేట్లు ఫిక్స్ చేసి వారు అడిగింది ఇస్తేనే ఎలాంటి పనులులైన క్షణాల్లో చేసి పెడుతున్నారు అనే ఆరోపణలు ఉన్నాయి. ఈ కార్యాలయంలో గత ప్రభుత్వంలో వచ్చిన ఓ ఉన్నత అధికారి రూట్ అయితే సపరేట్ గా మారింది అన్ని శాఖలను తన రిమోట్ తో ఆపరేట్ చేస్తున్న ఇతను తన పరిధిలో జరిగే ప్రతి పనికి ఏదో ఒక నజరానాను ఇస్తేనే ఆ వైపు చూస్తాడు లేకుంటే కనీసం ఆ వైపు కూడా శ్వాస వదలడు. అన్ని విభాగాలను తన కను సైగ ల్లో పెట్టుకున్న ఈ అధికారి పురపాలక సంఘ పరిధిలో సెక్షన్ల వారిగా అవినీతికి పాల్పడే సిబ్బంది మిగతా 5లో..

మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డికి

## 14 రోజుల రిమాండ్


పిటి వారెంట్‌పై కోర్టుకు..

వివరాలు 4 లో..




సూర్య 19వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

నేటిదినపత్రికసూర్యకు, యాజమాన్యానికి, వారి సిబ్బందికి 19వ వార్షికోత్సవ శుభాకాంక్షలు







## పీజీఆర్ఎస్ అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

– చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే ప్రతి అర్జీని నిర్ణీత గడువులోగా రీ ఓపెన్ కి ఆస్కారం లేకుండా నాణ్యతతో పరిష్కారం చూపేలా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన పి.జి.ఆర్.యస్ కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు అందజేసిన అర్జీలను కలెక్టర్ సుమిత్ కుమార్ స్వీకరించారు. జిల్లా కలెక్టర్ వారితో పాటు జిల్లా జాయింటు కలెక్టరు జి. విద్యాధరి, మిగతా 2లో..




# పీజీఆర్ఎస్ అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

### మొదటిపేజీ తరువాయి

ట్రైనీ కలెక్టర్ నరేంద్ర పాడెల్‌తో పాటు ప్రజల నుంచి అర్జీ స్వీకరించే కార్యక్రమంలో డిఆర్ఓ మోహన్ కుమార్, ఆర్డీవో శ్రీనివాసులు, డిప్యూటీ కలెక్టర్ విజయలక్ష్మి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సంధర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో వచ్చిన అర్జీలను నాణ్యతతో గడువులోగా పరిష్కారం చూపాలని, ఎలాంటి అలసత్వం ఉండరాదని తెలిపారు. పరిష్కారం చూపలేని అర్జీదారునికి స్పష్టంగా ఎండార్స్మెంట్ చేసి తెలపాలని ఆదేశించారు. రీ ఓపెన్ కి తావు లేకుండా పరిష్కారం చూపాలని అన్నారు. ఈనెల 21వ తేదీన నిర్వహించే పిజిఆర్ఎస్ కార్యక్రమం నందు భూ సమస్యలు పరిష్కరించడానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని ఆరోజు సంబదిత ఎమ్మార్వోలు, డిప్యూటీ తాహసిల్దార్లు కచ్చితంగా నివేదికలతో రావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబందించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 301 అర్జీలు

**– పిజిఆర్ ఎస్ లో వచ్చిన అర్జీలు పునరావృతం కాకుండా పరిష్కారం చూపాలి**
**– జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్**



**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, (పి జి ఆర్ ఎస్) కార్యక్రమంలో వచ్చిన అర్జీలను నాణ్యతతో పరిష్కారం చూపి మానవతా దృక్పదంతో వ్యవహరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) లో జిల్లా కలెక్టరేట్ కార్యాలయమునకు మారుమూల ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులకు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించిన పిజిఆర్ఎస్ పరిష్కార వేదిక ఆవరణంలో వారు కూర్చోడానికి వీలుగా కుర్చీలు, వైద్య ఆరోగ్య శాఖ వారిచే వైద్య శిబిరం, త్రాగునీటి సౌకర్యం, సూదురా ప్రాంతాల నుండి వచ్చు వారికి టి, కాఫీ ఏర్పాటు చేసి వచ్చిన అర్జీదారులకు అందించి ఎటువంటి అసౌకర్యం కలగకుండా వారియొక్క సమస్యలను సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు. జిల్లాలోని డివిజన్, మండల స్థాయి వరకు ఆర్డీవోలు తాసిల్దారులు, ఎంపిడిఓ లు తదితర అధికారుల వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానంతో అర్జీదారుల సమస్యలపై అధికారులతో అక్కడికక్కడే వర్చువల్ విధానంలో మాట్లాడి పరిష్కారం చూపుతున్నారు. ఈ సందర్భంగా పీజిఆర్ఎస్ అర్జీలను నిర్దేశిత గడువులోపు పరిష్కరించాలని, పెండింగ్ అర్జీలను నిర్ణీత గడువులోగా అర్ధవంతంగా పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ అధికారులను ఆదేశించారు. జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు దేవేంద్ర రెడ్డి, శివశంకర్ నాయక్,సుధా రాణి, రోజ్ మాండ్ ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి, ఆన్లైన్ నమోదు చేసి అర్జీదారులకు రసీదులు అందించారు.

**శాఖల వారీగా అర్జీల వివరాలు**

రెవెన్యూ -136, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్- 10, స్కూల్ ఎడ్యుకేషన్- 12, పంచాయతీ రాజ్- 21, సివిల్ సప్లైస్- 19, జాతీయ రహదారులు- 8, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ -2, రూరల్ డెవలప్మెంట్ -3, విద్యుత్ శాఖ -6, స్కిల్ డెవలప్మెంట్ -1, రుయా- 1, అటవీ శాఖ- 3, హౌసింగ్- 2, మెడికల్ -4, రూరల్ పావర్టీ- 4, ఆర్టీసీ- 1, ఏపీ.ఐసీసీ- 1, ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ -1, ఇరిగేషన్ -5, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్- 6, సమగ్ర శిక్ష -1, ఐసిడిఎస్ -1, పోలీస్- 13, సర్వే శాఖ- 7, జి ఎస్ డబ్ల్యూ ఎస్ -2, టిటిడి- 1, ఆర్ డబ్ల్యు ఎస్- 1, జల వనరుల శాఖ -1, మొత్తం 301 అర్జీలు రావడం జరిగిందని సంబంధిత అధికారులు వచ్చిన అర్జీల పై దృష్టి పెట్టి వేగవంతంగా పరిష్కరించాలని స్పందనకు హాజరైన వివిధ శాఖల అధికారులను జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.

# రాబోయే రోజుల్లో హస్తకళలకు మంచి రోజులు

**– వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్ విభాగంలో రాష్ట్రానికి ఏడు అవార్డులు**
**– ఢిల్లీలో జరిగిన అవార్డుల ప్రధానోత్సవంలో పాల్గొన్న హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్**




**తిరుపతి క్రైమ్, మేజర్ న్యూస్:** రాష్ట్ర హస్తకళలకు అత్యధికంగా జాతీయ అవార్డులు దక్కడం హర్షనీయమని హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ చెప్పారు. సోమవారం ఢిల్లీలోని భారత్ మండపంలో జరిగిన అవార్డుల ప్రధానోత్సవంలో డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన రాష్ట్రం హస్తకళలకు పుట్టినిల్లు అన్నారు. రాష్ట్ర చేనేత, హస్త కళలకు ఏడు అవార్డులు రావడం చాలా సంతోషమన్నారు. రాష్ట్రంలో హస్తకళలను ముఖ్య మంత్రి చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ఎంతగానో ప్రోత్సహిస్తున్నారన్నారు. ఈ అవార్డులను జిల్లా కలెక్టర్లు, కళాకారులతో కలిసి అందుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. బొబ్బిలి వీణ, ఏటికొప్పాక బొమ్మలు, పెద్దాపురం సిల్క్, చీరాల సిల్క్, వెంకటగిరి చీర, ధర్మవరం పట్టు, నరసాపురం అల్లికల కుట్టు హస్తకళలకు అవార్డులు వచ్చాయని తెలిపారు. అవార్డులు సాధించిన కళాకారులకు అభినందనలు తెలిపారు. ఈ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సెక్రటరీ సిసోడియా, హ్యాండ్‌లూమ్స్ టెక్స్టైల్స్ కమిషనర్ జి. రేఖారాణి (ఐఏఎస్), ఏపీ హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వైస్ ఛైర్మన్ ఎం. విశ్వ, మరియు విజయనగరం జిల్లా కలెక్టర్ డా. బి ఆర్ అంబేద్కర్ పాల్గొన్నారు.





## పేదలకు స్థలాల కోసం

# చిలేపల్లి దగ్గర పరిశీలన

**– మున్సిపల్ పార్టీ అధ్యక్షులు రాజకుమార్**

**కుప్పం, మేజర్‌న్యూస్:** నిరుపేదల సొంతింటి కల సహకారం చేయడమే లక్ష్యంగా అర్హులందరికీ స్థలాలు ఇవ్వలనే ధ్యేయంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు,కడ చైర్మన్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ సూచన సలహా మేరకు కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని చీలేపల్లి దగ్గర రెవెన్యూ సిబ్బందితో కలిసి మున్సిపల్ పార్టీ అధ్యక్షులు రాజ్ కుమార్ పర్యటించారు.కుప్పం మున్సిపల్‌లో స్థలం లేని నిరుపేదల కోసం చిలేపల్లి దగ్గర స్థలం పరిశీలించడం జరిగిందనీ ఆయన తెలిపారు. రాజ్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్రానికి, ప్రజలకు సీఎం చంద్రబాబు శ్రీరామరక్ష అని చెప్పారు. సంవత్సరంలో రాష్ట్రాన్ని చంద్రబాబు అభివృద్ధి బాట పట్టించారని తెలిపారు. అరాచకాలు, దుర్మార్గాలు చేయడం వల్లే గత పాలకులను ఇంటికి సాగనంపారని పేర్కొన్నారు. పేదలకు తమ ప్రభుత్వంలోనే ఇళ్ల నిర్మాణానికి స్థలాలు ఇవ్వడం జరుగుతుందని రాజ్ కుమార్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, కొత్తపేట ఇంచార్జ్ అప్పు ముఖేష్, టిఎన్ఎస్ఎఫ్ మునెప్ప మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## శివాలయంలో సోమవారం పూజలు

**చౌడేపల్లి రూరల్, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన చౌడేపల్లి శ్రీ అభీష్టత మృత్యుంజయ స్వామి ఆలయంలో సోమవారం విశేష పూజలు నిర్వహించారు. మహేష్‌లు ఉదయాన్నే పరమ శివునికి విశేషాభిషేకం అలంకరణ నిర్వహించారు. రాష్ట్ర నలుమూలల నుంచి కాకుండా తమిళనాడు కర్ణాటక నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారి అభిషేక పూజలో పాల్గొన్నారు. వారందరికీ పవిత్ర తీర్థప్రసాదాలు అందించారు.



# అభివృద్ధిని చూసి ఓర్వలేక అపద్ధపు ప్రచారాలు



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కూటమి నాయకులు మండల టిడిపి అధ్యక్షులు మాధవరెడ్డి జనసేన పార్టీ మండల అధ్యక్షులు విరుపాక్షి బిజెపి మండల అధ్యక్షులు జగదీష్ రాజు బిసి సెల్ కార్యదర్శి, మున్సిపాలిటీ అభివృద్ధి కమిటీ సభ్యులు శ్రీకాంత్ సయ్యద్ సుహేల్ మాట్లాడుతూ ఒక ప్రతిపక్ష పార్టీ అసెంబ్లీకి వెళ్లకుండా చంద్రబాబు నాయుడు ఏదో మోసం చేశాడని ప్రజలకు అన్యాయం జరిగిపోతున్నదని మా పరిపాలన చాలా బాగున్నదని కూటమి ప్రభుత్వంలో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అభివృద్ధి ఏమి జరగలేదని ఆదివారం రోజున పట్టణంలోఒక కార్యక్రమాన్ని నిర్వహించారు అన్నారు కూటమిప్రభుత్వం ఏర్పడి సంవత్సరకాలం అవుతున్నదని అమరావతి రాజధాని నుండి పోలవరం వరకు కూడా గత ప్రభుత్వం విధ్వంసం చేసి ఉంటే వాటిని అన్నిటిని కూడా సరిచేసి వాటిని గాడిలో పెట్టి అభివృద్ధినే కాకుండా సంక్షేమాన్ని కూడా పరుగులు పెట్టిస్తున్నారు. మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని ప్రభుత్వం ఏర్పడిన మొదటి నెలలోనే పెన్షన్లను గత ప్రభుత్వం రూ. 3వేలు ఇస్తుంటే 4000 రూపాయలకు పెంచాడని నిరుద్యోగులకు డీఎస్సీ రాష్ట్ర వ్యాప్తంగా అన్నా క్యాంటీన్లు విశాఖ ఉక్కు పరిశ్రమకు 15 వేల కోట్ల రూపాయలు ఉచిత గ్యాస్ సిలిండర్లు మనమిత్ర యాప్ల తల్లికి వందనం ఇలా ఒకవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమంలో దూసుకుపోతున్నది అయితే వైసిపి నాయకులు మా ప్రభుత్వంలోనేఅభివృద్ధి అంతా చేసామని ప్రగల్ బాలు పలుకుతున్నారు నిజంగా మీరు అభివృద్ధి చేసి ఉంటే మీరెందుకు 11 సీట్లకే పరిమితం అవుతారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు సివిరెడ్డి పోలీస్ గిరి క్లస్టర్ ఇంచార్జ్ గంగాధర్ ప్రసాద్ స్వామి సమీపతి యాదవ్ వెంకటరెడ్డి మోపురి మోహన్ రాంబాబు హరి పెద్ద సంఖ్యలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే పారంభోత్సం

**చిట్టమూరు మేజర్‌న్యూస్ :** గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ చేతుల మీదుగా సోమవారం మండలంలో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు నిర్వహించారు. సూపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఉప్పలమర్తి,మెట్టు పంచాయితీల పరిధిలోని ఆయా గ్రామాల్లో ఆయన పర్యటించారు. సీసీ రోడ్లు,అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో కిషోర్ నాయుడు, మాజీ జడ్పిటిసి సభ్యురాలు దువ్వూరు భారతమ్మ,మండల యువత అధ్యక్షులు దువ్వూరు సాయి మౌళి రెడ్డి,స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు సమ్మె



**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరులో రాష్ట్ర, జిల్లా కమిటీల పిలుపు మేరకు ఏ.పీ. మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సి.ఐ.టి.యు) ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె రెండో రోజుకు చేరుకుంది. మున్సిపల్ కార్యాలయం ఎదుట ఇంజనీరింగ్ కార్మికుల నాయకులు మాట్లాడుతూ జీ.ఓ. నెంబర్ 36 సంబంధించిన జీతాలు వర్తింప చేయాలని, 17 రోజుల సమ్మె కాలపు ఒప్పందాలు అమలు చేయాలని కోరారు, సానుభూతి మాటలు కాకుండా నిర్దిష్టమైన హామీలతో, మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సంఘం కార్యదర్శి దారా కోటేశ్వరరావు, పి భాస్కర్ వై.సుబ్రహ్మణ్యం, కె పో లయ్య, ఎస్ కామేశ్వరరావు, ఎస్.కె నయీం, సి.హెచ్ సుబ్బారావు, గూడూరు సి.ఐ.టి.యు పట్టణ ప్రధాన కార్యదర్శి బి.వి.రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్లు ఆక్రమిస్తున్నారంటూ కలెక్టర్ ఫిర్యాదు

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం మంజూరు చేసి నిర్మించుకుని జీవిస్తున్న నివాస స్థలము, ఇంటిని అక్రమ రిజిస్ట్రేషన్ చేయించుకుని వేధింపులకు గురించేస్తున్నారని చిల్లకూరు కృష్ణాపురంకు చెందిన కొమరగిరి సీతారామమ్మ జిల్లా కలెక్టర్, ఎస్పీ లకు ఫిర్యాదు చేసింది. చిల్లకూరు రెవెన్యూ పరిధిలోని కృష్ణాపురం గిరిజన కాలనీ లోని తమకు వారసత్వం గా సంక్రమించిన ఇంటి నీవేశ స్థలం లో 2008 వ సంవత్సరంలో ప్రభుత్వం వారు మంజూరు



చేయగా నిర్మించుకున్న పక్కా గృహం లో నివాసం ఉంటున్నట్లు తెలిపారు. చిల్లకూరు గ్రామానికి చెందిన బెల్లంకొండ ధనలక్ష్మి తమ ఇళ్లు తనకి విక్రయించినట్లు నకిలీ పత్రాలు సృష్టించి ఇబ్బంది పెడుతున్నట్లు ఆదేవన వ్యక్తం చేశారు. నిరక్ష్యరాస్యలైన తమచే సంతకాలు చేయించుకుని నమ్మకద్రోహం చేసినట్లు పేర్కొన్నట్లు దీనిపై విచారణ చేసి న్యాయం చేయాలని ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు.

## సూళ్లూరుపేటలో కార్డెన్ సెర్చ్ ...10 మోటారు బైకులు స్వాదీనం...



**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ యం. మురళి క్రిష్ణ. ఎస్.ఐ. బ్రహ్మ నాయుడు, బృందం ఆధ్వర్యంలో జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు ఆదివారం తెల్లవారు జామున సూళ్లూరుపేట పట్టణ ఫరిథిలోని పలు ప్రాంతాల్లో కార్డెన్ చర్చ్ నిర్వహించారు. దివ్య చక్రాల వాహనాలకు సంబంధించిన సరైన ధృ్మ వ పత్రాలు లేని 10 మోటారు బైకులను స్వాధీనం చేసుకున్నారు. ఇందలో భాగంగా సి.ఐ. మాట్లాడుతూ వాహన దారులుకు సంబంధించి రికార్డులను సక్రమంగా ఉంచు కోవాలన్నారు. అంతే కాకుండ డ్రైవింగ్ లైసెన్సు, హెలి మెట్ తప్పని సరిగా ఉంచు కోవాలని అన్నారు. సూళ్లూరుపేట పట్టణప్రాంతంలో మాదక ద్రవ్యాలు, గంజాయి. లాంటి మత్తు పదార్థాలు అమ్మే వారిని గుర్తించి పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

## కొత్తపేట రోడ్డు విస్తరణ కోసం స్థల పరిశీలన



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం మున్సిపాలిటి పరిధిలో భవిష్యత్ తరాలను దృష్టిలో పెట్టుకుని రాబోయే రోజుల్లో ట్రాఫిక్ ఇబ్బందులను అధిగమించేందుకు రోడ్డు వెడల్పు కార్యక్రమాలను ముమ్మరం చేయాలని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, మున్సిపల్ పార్టీ అధ్యక్షులు రాజకుమార్ సోమవారం రోడ్డు విస్తరణ కోసం స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా కుప్పం మున్సిపల్ టిడిపి అధ్యక్షులు రాజ్ కుమార్ నాయకులతో కలిసి సోమవారం స్థలాన్ని పరిశీలించారు.వారు మాట్లాడుతూ రోడ్డు వెడల్పునకు అందరూ సహకరించాలన్నారు. కుప్పం మున్సిపాలిటీని అధినేత నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం సర్వాంగ సుందరంగా అభివృద్ధి చేసి చూపిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ కన్నన్, సత్యేంద్ర శేఖర్, కొత్తపేట యూనిట్ ఇంచార్జ్ అప్పు ముఖేష్, స్థానిక నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## 3 టన్నుల రేషన్ బియ్యం పట్టివేత, డ్రైవర్‌తో సహా ఇద్దరు కూలీల అరెస్టు

**కుప్పం, మేజర్‌న్యూస్:** అక్రమముగా తరలిస్తున్న 3 టన్నుల తమిళనాడుకు చెందిన రేషన్ బియ్యంను డ్రైవర్ తో సహా ఇద్దరు కూలీలు వ్యక్తులును అరెస్టు చేసినట్లు డిఎస్పీ బి.పార్ధసారధి పేర్కొన్నారు. కుప్పం డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ చిత్తూరు జిల్లా ఎస్పి ఎన్.మణికంఠ ఛందోలు, ఐపీఎస్ వారి ఆదేశాల మేరకు డీఎస్పీ పార్ధసారధి ఆద్వర్యంలో ఆంధ్ర తమిళనాడు సరహద్దు ప్రాంతం నుంచి అక్రమముగా తమిళనాడుకు చెందిన రేషన్ బియ్యంను తరలిస్తున్న వ్యక్తులపై నిఘా ఉంచడమైనధని తెలిపారు. అందులో భాగముగా సోమవారం ఉదయం 8.00 గంటలకు కుప్పం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లేష్ యాదవ్ కి రాబడిన సమాచారం మేరకు, రామకుప్పం ఎస్సై పీ. వెంకట మోహన్, రామకుప్పం రెవిన్యూ అధికారులు వారి సిబ్బందితో రామకుప్పం మండలం, రామకుప్పం పెట్రోల్ బంక్ వద్ద వాహనములో వెనుక తెల్లటి ప్లాస్టిక్ సంచులతో లోడ్ కలిగి ఉండి, డ్రైవర్ తో కలిపి మరో ఇద్దరు వ్యక్తులు వస్తూ పోలీస్ వారు వాహనాలు తనిఖీ చేస్తుండటం చూసి సదరు వ్యక్తులు వాహనముతో పాటు పారిపోవుటకు ప్రయత్నం చేయగా అది చూసి వారిని పట్టుకొని రెవెన్యూ అధికారుల సమక్ష్యములో వాహనములో ఉన్న అక్రమముగా తరలిస్తున్న 3 టన్నుల తమిళనాడుకు చెందిన రేషన్ బియ్యంను వాహనము నడుపుతున్న ననియాల గ్రామానికి చెందిన సాగర్ అను వ్యక్తిని అతనితో పాటు ఉన్న కూలీలు గోవింద రాజ్, మాణిక్ అను వారిని అదుపులోకి తీసుకొని విచారించగా వి. కోట కి చెందిన ఆండ్యప్ప, రామకుప్పం మండలానికి చెందిన కుమార్ నాయక్ అను వారు చెప్పిన విధముగా తమిళనాడుకు చెందిన రేషన్ బియ్యంను అక్రమ రవాణ చేస్తున్నట్లు చెప్పినారని పోలీసులు చెప్పారు.అంతట సదరు వ్యక్తులను అరెస్ట్ చేసి 3 టన్నుల తమిళనాడుకు చెందిన రేషన్ బియ్యంను, బియ్యం రవాణ చేయుటకు చేసుకోవడమైనది.కుప్పం సబ్- డివిజన్ పరిదిలో పి.డి.ఎస్ రైస్/ తమిళనాడు రేషన్ బియ్యం అక్రమముగా వ్యాపారం చేసిన రావణా చేసిన చట్టానికి విరుద్ధంగా వ్యవహరించే వారికి కఠిన అటువంటి వారి పై కఠిన చర్యలు తీసుకోబడును అని డిఎస్పీ బి.పార్ధసారధి తెలిపారు.



## గ్రామ వార్డ్ సచివాలయం ఎనర్జీ అసిస్టెంట్స్ సమస్యలు పరిష్కరించండి



**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయ ఎనర్జీ ఎంప్లాయీస్ అసోసియేషన్ -5 ఆధ్వర్యంలో చేపట్టిన కార్యాచరణలో భాగంగా మూడో ఘట్టం అయినటువంటి నల్ల బ్యాడ్జ్ తో గ్రామ వార్డు సచివాలయం ఎనర్జీ అసిస్టెంట్ విధులకు హాజరయ్యారు ఇందులో భాగంగా సోమవారం మధ్యహ్నం సమయంలో ఎనర్జీ అసిస్టెన్స్ అందరూ సూళ్లూరుపేట విద్యుత్ కార్యాలయం ముందు నిరసన తెలియచేశారు .ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయాల ఎనర్జీ అసిస్టెంట్ అసోసియేషన్ సంఘం రాష్ట్ర నాయకులు కైలాసం అశోక్ రాజ్ మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో గత 5 సంవత్సరాల 8 నెలగా విధులు నిర్వర్తిస్తున్న ఎనర్జీ అసిస్టెన్స్ కు కొత్త సర్వీస్ రూల్స్ అమలు చేయడాని వ్యతిరేకిస్తూ అదేవిధంగా విద్యుత్ సంస్థలో ఉన్నటువంటి పాత సర్వీస్ రూల్స్ అమలుచేసి ఏ యల్ యం గా ప్రమోషన్ కల్పించాలి అని డిమాండ్ చేశారు. తమ సమస్యల పరిష్కరించనీ యెడల ఉద్యమ కార్యాచరణలో భాగంగా 21వ తేదిన ఛలో విజయవాడ మహా దర్నలో పాల్గొనడానికి సిద్ధంగా ఉండాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు ఉచ్చూరు సురేష్ ,యం శ్రీనివాసులు, పి మురళీ, ఈ శ్రీనివాసులు , యాన్ తేజ, ఏ విజయ్, జీ హేమంత్ ,ఓం సాయి తదితరులు పాల్గొన్నారు.



## సేకరించిన చెత్త రోడ్డుపై వేస్తూ వెళుతున్న మున్సిపల్ బండి

**నగరి, మేజర్‌న్యూస్:** నగరి మున్సిపల్ పరిధిలో నున్నటి వంటి చెత్త లను సేకరిస్తున్న బండి మొత్తం చెత్తలతో నిండి పోవడంతో దానిని అలాగే రోడ్డుపై తీసుకొని వస్తున్న నేపథ్యంలో గాలికి ఆ చెత్త అంత రోడ్డు పడు తున్నది కానీ ఇదేమీ తెలియనట్టు మున్సిపల్ అధికారులు వ్యహరిస్తున్నారు. చెత్త అంతా నిండిన తరువాత చెత్తబండికి తెర కప్పి ఉంచితే బయటకు పడడం అసాధ్యం కనుక మున్సిపల్ చెత్త బండ్లకు తెర వేసుకొని వెళ్లాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. కావున మున్సిపల్ అధికారులు తెర తక్షణమే ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే బడుగు బలహీన వర్గాల అభివృద్ధి

**కె వి బి పురం మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీతోనే బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సంక్షేమాలు, ఎన్ని కల్లో మేనిఫెస్టోలో తెలిపిన ప్రకారం ఒక సంవత్సరంలోనే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడంలో భారతదేశంలో ఎక్కడా లేని విధంగా పేదలకు పథకాలు అమలు పరిచారని సుపరిపాలన నేటి కార్యక్రమమని జిల్లా నియోజక వర్గం రైతు విభాగం అధ్యక్షుడు కనపర్తి గోపీనాథ్ రెడ్డి అన్నారు. మండ లంలోని మేజర్ పంచాయతీలోని కలతురు దళితవాడలో సోమ వారం ఉదయం సూపరి పాలన తొలి అడుగుకార్యక్రమాన్ని కె గోపీనాథ్ రెడ్డి టిడిపి కార్యకర్తలు పార్టీ కమిటీ అధ్యక్షులతో కార్యకర్తలతో కలిసి తొలి అడుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గోపినాథ్ రెడ్డి ఇంటింటికి వెళ్లి సంవత్సర కాలంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాల అమలు తీరు కరపత్రాలను కుటుంబ యజమానులకు అందించారు. ఆయన మాట్లాడుతూ గుంతల లేని రోడ్లు గుంతల రహిత రోడ్లు లక్ష్యంగా మరియు ఎనిమిది వందల అరవై ఆరు కోట్లు వ్యయం తో జాతీయ రహదారులను విస్తరణ చేపట్ట డం మైనారిటీ మహిళలపై వేధింపులు దాడులు తగ్గించడం మత్స్యకా రులకు 20వేల పెంపు, నామినేటెడ్ పోస్టుల్లో 30% రిజర్వేషన్, వేల కోట్లు బ్యాంకింగ్ రుణాలు రైతుల నుంచి ఎనిమిది లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ అలాగే తల్లికి వందనం రైతు రుణాలు దీపం పథకంలో ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సుఖీభవ ప్రారంభం యువతకు తదితర ఉద్యోగాలు సంవత్సర కాలంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలను ఆయన వివరించారు 2040 విజన్ తెలుగుదేశం పార్టీ మన ముఖ్యమంత్రి నాయుడు లక్షమని మనమందరం దానికి అంకితభావంతో పనిచేసి తెలుగుదేశం పార్టీని విజయవంతంగా నడపాలని ఆయన ధ్యేయమని అందరం తెలుగుదేశం పార్టీకి కట్టబడి ఉండాలని ప్రతి ఇంటా కుటుంబంలో తెలిపారు.



**KUPPAM MUNICIPALITY**
**'e' Procurement Tender Notice**
**Roc. No: 1924/2024/E1, Dt:15.07.2025**
**Tender Notice No.02/2025-26/AE, Dt:15.07.2025**

1. No. of Works : 1 No's
2. T.S.Amount/E.C.V. Amount : 40.00 Lakhs
3. Bid Document Downloading Start Date : 15.07.2025 at 11.00 AM
4. Bid Document Downloading End Date : 21.07.2025 at 3.00 PM
5. Bid Document Submission Closing Date : 21.07.2025 at 3.30 PM
6. Price Bid Opening Date : 21.07.2025 at 3.31 PM
7. Name & Address of the Concerned Officer : Commissioner, Kuppam Municipality, Kuppam-517425. Cell: 9849901049.

Further details can be seen @ 'e'procurement market place at https://tender.apeprocurement.gov.in from 15.07.2025 at 11.00 AM

Sd/-
Commissioner
Kuppam Municipality.

## కుప్పం మున్సిపాలిటీని ఆదర్శంగా నిలిపేందుకు కృషి

### రాష్ట్ర స్థాయిలో కుప్పం మున్సిపాలిటీకి ఐదవ స్థానం

### మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం మున్సిపాలిటీ మరోసారి రాష్ట్రస్థాయిలో చోటు సాధించిందని మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరావు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 123 నగర, పురపాలక సంఘాలకు సంబంధించిన ఆస్తి పన్నులకు గాను కుప్పం మున్సిపాలిటీ రాష్ట్రస్థాయిలో ఐదవ స్థానంలో నిలిచింది. మున్సిపాలిటీలో ఆస్తిపన్ను విలువ 111 శాతం పెరిగింది. ఈ జాబితాలో కమలాపురం, మైదుకూరు, సామర్లకోట, ధర్మవరం మున్సిపాలిటీలు తొలి నాలుగు స్థానాల్లో నిలిచాయి. పెద్ద పెద్ద నగర కార్పోరేషన్లు, మున్సిపాలిటీలతో పోల్చితే నాలుగేళ్ల క్రితం ఏర్పాటైన కుప్పం మున్సిపాలిటీ ఆస్తిపన్ను పెరుగుదలలో రాష్ట్రస్థాయిలో ఐదవ స్థానంలో నిలవడం విశేషంగా చెప్పుకోవాలి. ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం పారిశుద్ధ్యం విషయంగా మున్సిపాలిటీల్లో నిర్వహించిన ఐవిఆర్ఎస్ సర్వేలో సైతం కుప్పం మున్సిపాలిటీ రాష్ట్రస్థాయిలో 15వ స్థానంలోపు నిలిచిన విషయం విదితమే. మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, కడ ప్రాజెక్టు డైరెక్టర్ వికాస్ మరమ్మత్ సూచనలతో కుప్పం మున్సిపాలిటీని ఆదర్శంగా మలచేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ వార్షిక సంవత్సరంలో మున్సిపాలిటీ పరిధిలో ఆస్తిపన్ను 111శాతం పెరగడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ, మున్సిపల్ నిధులతో ప్రజలకు అవసరమైన వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## దొంగ అరెస్ట్.. 416 గ్రాముల బంగారు నగలు స్వాధీనం

### నిందితుడు 14 కేసుల్లో ముద్దాయి

**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:** ఇళ్లల్లో చోరీలకు పాల్పడే నిందితుడు 28 సంవత్సరాల మణికంఠను అరెస్టు చేసి అతని వద్ద నుంచి 37 లక్షల 44 వేల రూపాయల విలువచేసే 416 గ్రాముల బంగారు నగలు స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు తెలిపారు. సోమవారం ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎస్పీ హర్షవర్ధన్ రాజు మీడియాకు వివరాలు తెలియజేశారు. పార్వతీపురం జిల్లా కు చెందిన సూర్యారావు కుమారుడు చందక మణికంఠ 28 సంవత్సరాలు. ఈనెల 5వ తేదీ నాయుడుపేటలోని మూగాంబిక దేవాలయంవీధిలో నివాసం ఉంటున్న గంగినేని హరేంద్ర ఇంటిలో చోరీకి పాల్పడ్డాడు. ఇంటిలోని బీరువాలో ఉన్న 52 సవర్ల బంగారు నగలను దోచుకెళ్లాడు. ఇంటి యజమాని హరేంద్ర ఫిర్యాదు మేరకు నాయుడుపేట సీఐ బాబి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు నాయుడుపేట డిఎస్పి చెంచుబాబు ఆధ్వర్యంలో సీఐ బాబి, పోలీస్ సిబ్బంది సాంకేతిక పరిజ్ఞానంతో నిందితుడి ఆచూకీ కనుగొని వారం రోజుల్లో అతని స్వగ్రామంలో ఉండగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిని పోలీసులు తమదైన శైలిలో విచారించడంతో నాయుడుపేటలోని హరిద్ర ఇంటిలో చోరీ





కి పాల్పడింది. తానేనని ఒప్పుకోవడంతో చోరీకి గురైన బంగారు నగలు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు మణికంఠపై రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాలలో 14చోరీల కేసులు నమోదయ్యాయి. నిందితుడిని అరెస్టు చేయడంలో కీలక పాత్ర పోషించిన నాయుడుపేట డిఎస్పి చెంచు బాబు పర్యవేక్షణలో సిఐ బాబి, ఎస్ఐ ఆదిలక్ష్మి, పోలీస్ సిబ్బందిని ఎస్పీ హర్షవర్ధన్ రాజు ప్రత్యేకంగా అభినందించి క్యాష్ రివార్డులను అందజేశారు.

**హెూమ్ స్టేలపై ప్రత్యేక నిఘా పెట్టాం....** ఇటీవల తిరుపతి ఉన్న హెూం స్టేలలో అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయని ఆరోపణలు రావటంతో వాటిపై పూర్తి నిఘా పెట్టామని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు తెలిపారు. హెూమ్ స్టేల వివరాలు అన్నిటిని ప్రత్యేక యాప్‌లో పొందుపరుస్తున్నట్లు చెప్పారు. హెూమ్ స్టేలలో దిగే వారి ఆధార్ కార్డులతో పాటు, ఇతర వివరాలను పొందుపరిచి యాప్‌లో అప్లోడ్ చేయాల్సి ఉంటుందన్నారు. ఆ వివరాలన్నీ తమకు అనుసంధానంగా ఉన్న యాప్‌లోకి వస్తాయన్నారు. తిరుపతిలోని తిరుచానూరు, తిరుపతి సబ్ డివిజన్ల పరిధిలో ఉన్న హెూం స్టేల వివరాలను సేకరించే పనిలో తమ సిబ్బంది ఉన్నట్లు చెప్పారు. ఏది ఏమైనా హెూమ్ స్టేల్లలో జరుగుతున్న అసాంఘిక కార్యక్రమాలను అడ్డుకట్ట వేసేందుకు ప్రణాళికలను రూపొందిస్తున్నట్లు ఎస్పీ చెప్పారు.



## రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తాచాటిన క్రీడాకారులు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాష్ట్రస్థాయి ఛాంపియన్ మోడ్రన్ పెంటథ్లాన్ లేజర్రన్ 2025-26 క్రీడా పోటీలలో తిరుపతికి చెందిన క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ చాటి పతకాలు సాధించారని అథ్లెటిక్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మౌనిక తెలిపారు. గుంటూరు జిల్లా నర్సారావుపేటలోని కోడెల శివప్రసాద్ స్టేడియంలో ఈనెల 12,13వ తేదీలలో రెండ రోజుల పాటు ఈ పోటీలు సాగాయన్నారు. ఇందులో మెన్స్ విభాగంలో తిరుపతికి చెందిన జి.పవన్ కల్యాణ్ సిల్వర్ మెడల్, అండర్ 19 విభాగంలో కె.పునీత్ బ్రౌన్స్ మెడల్, అండర్ 15 విభాగంలో కె.మోహిత్ సిల్వర్ మెడల్ సాధించడం సంతోషకరమని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభతో సత్తాచాటిన ఈ క్రీడాకారులు ఆగస్టున బీహార్‌లో జరిగే జాతీయ స్థాయి క్రీడా పోటీలకు అర్హత సాధించారని తెలిపారు. ఆమెతో పాటు ఎడ్యుకేషనల్ సైకాలజిస్ట్ మోటివేటర్ కె.హరిబాబు, జిల్లాలోని పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డికి 14 రోజుల రిమాండ్

### పీటీ వారెంట్‌పై కోర్టుకు

**గూడూరు, మేజర్‌న్యూస్:** మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డికి గూడూరు కోర్టు 14 రోజుల రిమాండ్ విదించింది. సోమవారం ఉదయంమాజి మంత్రిని పిటి వారెంట్‌పై గూడూరు కోర్టుకు తీసుకు



వచ్చారు. గత ఎన్నికల సమయంలో పొదలకూరు మండలం విరువూరులో మద్యం నిల్వలు దొరికిన కేసులో కాకణి నిందితుడుగా వున్నారు. దీంతో మాజీ మంత్రి కాకాణిని వారెంట్‌పై నెల్లూరుజిల్లా సెంట్రల్ జైలు నుంచి గూడూరు కోర్టుకు తీసుకువచ్చారు, ఈ కేసులో వాదోపవాదాలు విన్న న్యాయమూర్తి కాకాణి గోవర్ధన్ రెడ్డికి 14 రోజులు రిమాండ్ విధించారు, కాకాని గోవర్ధన్ రెడ్డి గూడూరు కోర్టుకు తీసుకొస్తున్నారన్న సమాచారంతో పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. కోర్టుఆవరణంలో 144సెక్షన్ అమలు చేశారు. కాకాని గోవర్ధన్‌రెడ్డిని చూసేందుకు వైసీపీకి చెందిన నేతలు కార్యకర్తలు భారీగా కోర్టు వద్దకు చేరుకోవడంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఇప్పటికే కొన్ని కేసుల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఇప్పుడు లిక్కర్ కేసులో మరో 14 రోజులు రిమాండ్‌లో ఉండనున్నారు.

**పోలీసుల తీరుపై నిరసన : ఎమ్మెల్సీ మేరుగ...** లిక్కర్ కేసులో కాకాని గోవర్ధన్ రెడ్డిని గూడూరు కోర్టు వద్దకు తీసుకువస్తే అక్కడ పోలీసులు వ్యవహరించిన తీరుపై ఎంఎల్‌సి మేరుగ మురళీధర్ తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. కోర్టు వద్ద 144 సెక్షన్ విధించడంతో కోర్టు వద్దకు వచ్చిన ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్‌ను అనుమతించలేదు. దీంతో ఎమ్మెల్సీ మేరిగమురళీధర్ పోలీసుల తీరుపట్ల తీవ్రస్థాయిలో మండి పడ్డారు. ఎమ్మెల్సీ మురళిధర్ మాట్లాడుతూ చట్టాలు చేసే సభలోసభ్యుడైన తనని చట్టాలు అమలు చేయాల్సిన అధికారులు అడ్డుకోవడం ఎండలోనే నిలబెట్టడం బ్రిటిష్ పోలీసుల తీరుకు నిదర్శనమని తీవ్రవాదిని చూసినట్టు కాకాని గోవర్ధన్ రెడ్డి పట్ల పోలీసుల వ్యవహారం ఉందన్నారు. ఇప్పటికే కాకాని గోవర్ధన్ రెడ్డిపై అనేక అక్రమ కేసులు నమోదు చేశారని కానీ కాకాని గోవర్ధన్ రెడ్డి తాటాకు చప్పులకు భయపడే వ్యక్తి కాదని కడిగిన ముత్యంలా బయటకు వస్తారని పోలీసులు వ్యవహరించిన తీరు సరికాదని ఎమ్మెల్సీ మురళీధర్ తెలిపారు.

## అధ్యాపకుని అవమానిస్తే చర్యలు తీసుకోరా

### వెటర్నరీ వర్సిటీలో ఎస్సీ, ఎస్టీల మనుగడ ప్రశ్నార్ధకమేనా.?

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీ వెటర్నరీ వర్సిటీలో ఎస్సీ, ఎస్టీ, అధ్యాపకుల మనుగడ ప్రశ్నార్ధకంగా మారిందని, వారిని విచక్షణా రహితంగా అవమానిస్తున్నా అధికారులుపై చర్యలు తీసుకోరా.? అని ఏపీ అంబేడ్కర్ యువజన సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు తాళ్లపాక దాము ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన సోమవారం దళిత సంఘ నాయకులతో కలిసి ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు జరుగతున్న అన్యాయంపై వీసీ రమణను నిలదీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వెటర్నరీ వర్సిటీలో పాలన అస్థవ్యస్తంగా మారిందని, దళిత ఉద్యోగులపై, అధ్యాపకులపై సంపన్న వర్గాలు చేస్తున్న వికృత చేష్టలు శృతిమించాయనని మండిపడ్డారు. అధ్యాపకుడు రవివర్మ కూర్చిని తీసేసి అవమానించిన తీరు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైనా అందుకు కారకుడైన రవీంద్రా రెడ్డిపై ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు. కోర్టు ఉత్తర్వులను సైతం అధికారులు అమలు చేయకుండా వ్యవహరిస్తున్నారంటే వర్సిటీలో పరిస్థితి ఎంతదారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. వర్సిటీని తప్పుదోవపట్టిస్తూ అర్హత లేకున్నా ఫేక్ డాక్యుమెంట్స్తో అసిస్టెంట్ రిజిస్ట్రార్గా పదవిలో కొనసాగుతున్న కిరణ్ బాబును, డైయిరీ కళాశాలలో దళితులతో అసభ్యకరంగా ప్రవర్తిస్తున్న సూపరింటెండెంట్ బాల కార్తీకన్ను వెంటనే విధుల నుంచి తొలగించి తీరాలని డిమాండ్ చేశారు. వర్సిటీలో ఉద్యోగులు చాలా మంది ఫేక్ డిగ్రీ సర్టిఫికేట్లతో ఉద్యోగులు ప్రమోషన్లు పొందరాని వారిని వెంటనే గుర్తించి విధుల నుంచి తొలగించి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తామే సీబీఐకి ఫిర్యాదు చేసి తీరుతామని హెచ్చరించారు.



# నిర్లక్ష్య ధోరణిలో ఏపీఎస్ ఆర్టీసీ




**కేవిబి.పురం, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన కేవీబీ.పురంలో 20 సంవత్సరాలుగా ఏపీఎస్ ఆర్టీసీ బస్టాండు నిరుపయోగంగా మూలన పడి ఉంది. 1998వ సంవత్సరంలో ఏపీఎస్ఆర్టీసీ వారు మండల కేంద్రంలో బస్టాండ్‌ను ఏర్పాటు చేశారు. ఆవిష్కరించిన రెండు సంవత్సరాల కాలవ్యవధిలోనే బస్టాండు ఉపయోగకరంగా ఉందని ఆ తర్వాత నుంచి ఆర్టీసీ బస్టాండు నిరుపయోగమై శిథిలావస్థకు చేరేవరకు కూడా ఏపీఎస్ఆర్టీసీ ఉన్నతాధికారులు పట్టించుకోవటం లేదని మండల ప్రజలు కోరడం జరిగింది. తిరుపతి జిల్లాలోనే అతి పెద్ద మండలంగా కేవీబీపురం పేరు ఉండి ఏపీఎస్ఆర్టీసీ బస్టాండు నిరుపయోగంగా శిథిలావస్థకు గురయ్యే వరకు ఆర్టీసీ ఉన్నతాధికారులు చొరవ చూపలేదని కేవిబిపురం మండల ప్రజలు వాపోయారు. గతంలో ఏపీఎస్ ఆర్టీసీ బస్టాండ్ నిర్మించిన తర్వాత నుంచి నగరి, తిరుత్తని, చిత్తూరు, పలమనేరు వరకు సర్వీసులు ఉండేవని అది కాస్త తీసివేయడంతో ఆర్టీసీ బస్టాండ్ నానాటికి శిథిలావస్థం గురై, వ్యర్థాలతో నిండిపోయింది. ఆనాటి మంత్రి బొజ్జల గోపాల కృష్ణారెడ్డి చేత భారీ జన సంద్రోహంతో ఈ బస్టాండ్‌ను ఆవిష్కరించడం జరిగింది. ప్రారంభించిన కొద్ది రోజుల్లోనే ఎంతో ప్రాముఖ్యం పొందింది. ఇంత సౌకర్యాన్ని కల్పించిన ఆనాటి మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి వారికి ప్రజలు ఆనాడు భారీ ఎత్తున అభినందనలు తెలిపారు. ఏది ఏమైనప్పటికీ తెలుగుదేశం కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి బావుంటుందని మండల ప్రజలు కోరడం జరిగింది. కానీ కాలక్రమేనా ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్య ధోరణి వలన మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ శిథిలావస్థకు చేరుకుంది. ఇకనైనా ఆర్టీసీ యాజమాన్యం సకాలంలో స్పందిస్తూ కేవిబి.పురం మండలకేంద్రంలోని బస్టాండ్‌ను మళ్లీ పున:ప్రారంభించి, సర్వీసులను ఇక్కడ అదేవిధంగా చేసి మెరుగైన ప్రయాణ సౌకర్యాలను ప్రజలకు అందించవలసిందిగా మండల ప్రజలు కోరడం జరిగింది.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం చేయకండి

### చిత్తూరు జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు

**చిత్తూరు (క్రైమ్), మేజర్‌న్యూస్:** స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కారం కార్యక్రమంలో 42 ఫిర్యాదులు స్వీకరించినట్లు జిల్లా మణికంఠ చందోలు అన్నారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు, నేరుగా ఎస్పీ మణికంఠ చందోలును అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్, ఇంచార్జ్ అడ్మిన్ రాజశేఖర రాజు, డిఎస్పీ సాయినాథ్‌లను కలిసి తమ సమస్యలను విన్నవించుకున్నారు. ఎస్పీ మాట్లాడుతూ ప్రజాఫిర్యాదుల పరిష్కారం కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, నిర్దేశించిన గడువులోగా ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. ప్రజలు తమ సమస్యలపై న్యాయం పొందేలా నిబద్ధతతో పని చేయాలన్నారు. ప్రతి ఫిర్యాదును సమగ్రంగా పరిశీలించి, త్వరితగతిన విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేయడమే మా లక్ష్యం అని ఎస్పీ అన్నారు. ఈ ఫిర్యాదులపై తక్షణ చర్య తీసుకొని ప్రజలు న్యాయం పొందేలా చూడాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు.



# ప్రజా సంక్షేమమే సీఎం చంద్రబాబు లక్ష్యం

### మండల అధ్యక్షులు గుజ్జలపూడి విజయ్ కుమార్ నాయుడు
### కొత్తచెరువులో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో
### పాల్గొన్న విజయ్ కుమార్ నాయుడు తేదేపా నేతలు

**ఓజిలి, మేజర్‌న్యూస్:** ప్రజా సంక్షేమమే సీఎం నారా చంద్రబాబునాయుడు లక్ష్యమని మండల అధ్యక్షులు గుజ్జలపూడి విజయ్ కుమార్ నాయుడు పేర్కొన్నారు. సోమవారం ఓజిలి మండలంలోని కొత్తచెరువు గ్రామంలో కూటమి ఏడాది పాలన సందర్భంగా భీమవరం ఉదయ్, కృష్ణమ్మ నాయుడు, వెంకటసుబ్బరాయుడు ఆధ్వర్యంలో సుపరిపాలన తొలి కడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విజయ్ కుమార్ నాయుడు పాల్గొన్నారు. గ్రామంలోని ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం పాలన విజయాలను ప్రజలకు వివరించారు. అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాల పట్ల అవగాహన కల్పించారు. గడపగడపకు తిరుగుతూ చేసిన అభివృద్ధిని, చేయబోయే అభివృద్ధిని గురించి ప్రజలకు వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇప్పటికే ఉచితంగా సిలిండర్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఇంట్లో ఎంతమందైతే పిల్లలు ఉంటారో వారందరికీ తల్లికి వందనం పథకంలో భాగంగా నగదును జమ చేశారన్నారు. గత పాలకులు ఆర్థిక విధ్వంసం సృష్టించిన. ఇచ్చిన హామీలు అమలు చేయడంలో ఎక్కడా కూడా రాజీ లేకుండా ప్రభుత్వం ముందుకి వెళ్తుందని వారు కొనిఆదారు. గత వైసీపీ పరిపాలన అరాచక పరిపాలనని, రాష్ట్రాన్ని అప్పులు పాలు చేసిందని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని గత పాలకులు బటన్ నొక్కుడు మోసాలతో అందరిని మోసం చేస్తే విధ్వంసం, అప్పులతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తే ఆ విధ్వంసం నుండి కోలుకోవడానికి సంవత్సర కాలం పట్టిందని. విధ్వంస విధానాలను గాడిలో పెడుతూనే ప్రజలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందని మండల అధ్యక్షులు గుజ్జలపూడి విజయ్ కుమార్ నాయుడు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు మహిళలు పాల్గొన్నారు.



# పలమనేరు మునిసిపాలిటీ మజాకా..!

(మొదటిపేజీ తరువాయి)

నుండి కూడా నజరానాలు వసూలు చేసేవాడు. దీంతో ఆ సంఘ కార్యాలయంలో పనిచేసే కొందరు అవినీతి సిబ్బంది ఆయన తీరుకు ఎదురు చెప్పిన ఆయన వినకపోవడంతో అందిన సొమ్మును అతనికి ఇచ్చి ఆ స్వామి వారు ఇచ్చే చిల్లరను తీసుకుంటున్నారని కూడా గుసగుసలు. అధికారికి వచ్చినప్పటినుండి పలమనేరు పురపాలక సంఘ కార్యాలయం పరిధిలో అవినీతి రాజ్యమేలుతున్న దాని గురించి పట్టించుకున్న ఉన్నత అధికారి గాని ప్రజాప్రతినిధులు గాని లేకపోవడంతో ఆయన ఆడిందే ఆట పాడిందే పాటగా మారిపోయిందని ఆ కార్యాలయానికి వివిధ రకాల పనుల కోసం వచ్చే ప్రజలు ఆరోపిస్తున్నారు. పలమనేరు మున్సిపాలిటీ పరిధిలో జరిగే పనులు నిర్లక్ష్యంగా ఎక్కడపడితే అక్కడ నిలిచిపోయి ఉన్న వాటన్నిటిని పర్యవేక్షించి సంబంధిత సిబ్బంది ద్వారా చర్యలు తీసుకోవాల్సిన అధికారి ఇలా ఉండడంతో ఇక పలమనేరు మున్సిపాలిటీ అభివృద్ధి నిలిచిపోయినట్టే అని తెలుస్తోంది. 25 వార్డులు కలిగిన పలమనేరు పురపాలక సంఘం అందుకు సంబంధించిన సిబ్బంది కూడా కొరత ఉండడంతో ఏ పనులు జరగాలన్న మందకోడిగానే జరుగుతోందని చెబుతున్నారు. నిబంధన మేరకైతే వార్డుకు ఓ సచివాలయం చొప్పున 25 సచివాలయాలు ఉండవలసి ఉంటుంది అయితే సిబ్బంది కొరతతో రెండు వార్డులకు కలిపి ఒక సచివాలయ పద్ధతిలో ప్రస్తుతం పలమనేరు పురపాలక సంఘం పనిచేస్తుంది. అయితే ప్రతి సచివాలయానికి ఓ వార్డు అడ్మిన్ ఉండవలసి ఉండగా ప్రస్తుతం పదిమంది లేనట్లు తెలుస్తోంది. ఉన్న సిబ్బందితో అధికారి ఆడుతున్న ఆటలు అంతా ఇంతా కాదని అంజన కాడికి అదరహాసంతో పలకరిస్తూ ఖజానాను తన అవినీతితో దోచుకు తింటున్నాడని ఆరోపణలు కో కొల్లలుగా వినిపిస్తోంది. పారిశుద్ధ్య విభాగానికి సంబంధించిన పరికరాలు కొనుగోలుగాని ఇతర ఏ వస్తువులు గాని తనకు నచ్చిన వారికి టెండర్లు ఇచ్చి వారి ద్వారా మామూళ్లు అందుకుంటున్నాడని కూడా తెలియ వచ్చింది. పలమనేరు పురపాలక సంఘం వైసిపి బలంతో ఉన్న వారి అండదండలను చూసుకొని ప్రస్తుత అధికార ప్రభుత్వ ప్రజా ప్రతినిధులను కూడా లెక్కచేయకుండాఒక పనులకు వాడవలసిన నిధులను ఈ కార్యాలయంలో మరొక పనులకు మళ్లిస్తూ ఉన్నారని కూడా తెలియ వచ్చింది. అలాగే పలమనేరు పట్టణ పరిధిలో నూతనభవనాలు నిర్మిస్తున్నారు వాటికి సంబంధించి పురపాలక టౌన్ ప్లానింగ్ విభాగంలో ఆస్తుల విలువలను బట్టి 14 శాతం చెల్లించవలసి ఉంటుంది. అయితే పలమనేరు పురపాలక సంఘంలో ప్రత్యేకంగా టౌన్ ప్లానింగ్ విభాగం లేకపోవడంతో ఆ అధికారి ఇష్టానుసారం అనుమతులు ఇచ్చి తన సొంత ఖజానాను పెంచుకున్నాడని ఆరోపణలు సైతం చెక్కర్లు కొడుతోంది. అలాగే అధికారి ఇంటి చుట్టూ ఎవరిని పక్కన పెట్టుకోకుండా ఒకవేళ పెట్టుకుంటే వారికి తన రహస్యాలు తెలిసిపోతుందన్న నెపంతో ఎవరిని దగ్గరికి చేరనీయకుండా చాలా రహస్యంగా అక్రమార్జనను సంపాదిస్తున్నాడు. అయితే ప్రజా ఆరోగ్య విభాగంలో పనిచేసే కొంతమందిని ఇంటిలో పని మనుషులుగా మాత్రం వాడుకుంటున్నట్లు తెలుస్తోంది. అలాగే ప్రస్తుతం పురపాలక సంఘానికి ప్రస్తుత అధికారపక్షం లేకపోవడంతో గత ప్రభుత్వానికి చెందినవారు ప్రతినిధులుగా ఉండడంతో వారిని మచ్చిక చేసుకోవడంతోపాటు ప్రస్తుత ప్రజా ప్రతినిధి కూడా నా చేతుల్లో ఉన్నాడని భయపడించి కొంతమంది చిన్నాచితక అధికార పక్ష నాయకుల పేర్లు వాడుకుంటూ తన అక్రమాలను కొనసాగిస్తున్నారు. అలాగే ఈ ఉన్నత అధికారితో పాటు ఇక్కడ పనిచేస్తున్న కొంతమంది అవినీతి సిబ్బంది తామేమి తక్కువ కాదంటూ కమకు కూడా అక్రమ ఆదాయం కావాలని తమకు కావలసిన పనులను చక్కదిద్దుకుంటూ తమ జోబులు నింపుకుంటున్నారని తెలుస్తోంది. ఇక ఆ ఓ అధికారి గురించి చెప్పవలసిన పనేలేదు గత కొన్ని సంవత్సరాలుగా ఇక్కడే విధులు నిర్వహిస్తుండడంతో ఆయన ఆడింది ఆటగా పాడింది పాటగా మారింది. ఈ అధికారికి ఎవరైతే నజరానా అందిస్తారో వారికి సంబంధించి కాంట్రాక్టు పనులైన బిల్లులైన టఫీ ఇచ్చే ఈ అధికారి గురించి అలాగే పురపాలక సంఘంలో జరుగుతున్న అవినీతి గురించి నేటి దినపత్రిక సూర్య ఇక మరో కథనాలతో పాఠకుల ముందు తెలియజేయనున్నది. అలాగే ప్రస్తుతం వైకాపా పాలకవర్గంలోని కొంతమంది కౌన్సిలర్లు ఈ ఉన్నతాధికారి గురించి ఆరోపిస్తున్న ఆరోపణలను సైతం మరో సంచికలో ప్రచురించనున్నాము.

## 16న టీటీడీ స్థానిక ఆలయాల్లో
# ఆణివార ఆస్థానం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి గోవిందరాజస్వామి ఆలయం, కోదండ రామాలయంలో జూలై 16వ తేదీ ఆణివార ఆస్థానం శాస్త్రోక్తంగా నిర్వహించనున్నారు. ఆణిమాసం చివరి రోజున నిర్వహించే కొలువు కావడంతో దీనికి ఆణివార ఆస్థానం అని పేరు. పూర్వం మహంతులు దేవస్థాన పరిపాలనను స్వీకరించిన రోజు అయిన ఈ ఆణివార ఆస్థానం పర్వదినం నాటి నుండి టిటిడి వారి ఆదాయ వ్యయాలు, నిల్వలు, వార్షిక లెక్కలు ప్రారంభమయ్యేవి. టీటీడీ ధర్మకర్తల మండలి ఏర్పడిన తరువాత వార్షిక బడ్జెట్‌ను మార్చి–ఏప్రిల్ నెలలకు మార్చారు.

**గోవిందరాజస్వామి వారి ఆలయం...** గోవిందరాజ స్వామి వారి ఆలయంలోని బంగారు వాకిలి వద్ద శ్రీదేవి, భూదేవి సమేత గోవిందరాజస్వామి వారిని వేంచేపు చేసి సాయంత్రం 5.30 నుండి 6.30 గంటల వరకు ఆస్థానం నిర్వహిస్తారు. పుండరీక వల్లి అమ్మవారి ఆలయం నుండి నూతన వస్త్రాలను విమాన ప్రదక్షణగా తీసుకువచ్చి గోవిందరాజస్వామి వారికి సమర్పించనున్నారు.

**కోదండరామాలయంలో....** కోదండరామాలయంలో బుధవారం సాయంత్రం 4 నుండి 5 గంటల వరకు ఆలయంలోని గరుడాళ్వార్ ఎదురుగా సీతాలక్ష్మణ సమేత కోదండరాములవారి ఉత్సవమూర్తులను వేంచేపు చేసి ప్రత్యేకంగా ఆస్థానం నిర్వహించనున్నారు. నూతన వస్త్రాలను విమాన ప్రదక్షణగా తీసుకువచ్చి సీతాలక్ష్మణ సమేత కోదండరామస్వామి వారి మూలవర్లకు, ఉత్సవర్లకు సమర్పించనున్నారు. ఈ కార్యక్రమంలో తిరుమల జీయర్ స్వాములు, ఆలయ అధికారులు పాల్గొననున్నారు.

## గ్రాప్లింగ్ పోటీల్లో విద్యార్థులకు గోల్డ్ మెడల్



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** అండర్ 15 వాస్తవ స్థాయిలో జరిగిన గ్రాప్లింగ్ పోటీల్లో వెదురుకుప్పం మండలం తిరుమలయ్య పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు గోల్డ్ మెడల్ ను సాధించినట్లు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు కె చాముండేశ్వరి తెలిపారు. రాష్ట్రస్థాయిలో 12, 13 తేదీల్లో జరిగిన గ్రాప్లింగ్ పోటీల్లో 44 కేజీల విభాగంలో 10వ తరగతి విద్యార్థులు యామని, 61 కేజీల విభాగంలో హేమ శ్రీ, 34 కేజీలు విభాగంలో 9వ తరగతి విద్యార్థి చైతన్య లు బంగారు పథకాలను సాధించారన్నారు. అదేవిధంగా 48 కేజీల విభాగంలో 9వ తరగతి విద్యార్థి ప్రతిష్ట వెండి పథకాన్ని, బాహర్షిని, భవ్యాలు రజిత పథకాలను సాధించినట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు. బంగారు, వెండి, రజిత పథకాలను సాధించిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు తోపాటు ఫిజికల్ డైరెక్టర్ త్రిలోక సుందరి, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

## మన్న సముద్రంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం



**ఏర్పేడు, మేజర్‌న్యూస్ :** మండలంలోని మన్న సముద్రం గ్రామంలో బూత్ నంబర్ 218 లో గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు మన్న సముద్రం గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో ప్రతి ఇంటింటికి వెళ్లి సంవత్సరం రోజుల కాలంలో ఎన్డీఏ ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు గురించి వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డి వారి గురువారెడ్డి. గ్రామ టిడిపి పార్టీ అధ్యక్షుడు సదా శంకర్ నాయుడు, బూత్ కన్వీనర్ కె మోహన్ రెడ్డి, టిడిపి పార్టీ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, వెంకటేష్ రెడ్డి ,నారాయణ శెట్టి , సుబ్రహ్మణ్యం రెడ్డి, తులసి, నాగరాజా యాదవ్, సుబ్రహ్మణ్యం, సతీష్, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కొండమల్లీ శ్వర స్వామికి అభిషేకం పూజలు



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని మాంబేడు పంచాయితీ డిఆర్ అండ్ కండ్రిగ సమీపంలోని అరుణగిరి క్షేత్రంలో వెలసి ఉన్న శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీ కొండ మల్లీ శ్వర స్వామికి అభిషేక పూజలు చేశారు. సోమవారం శ్రీ కొండమల్లీ శ్వర స్వామినిప్రత్యేకంగా అలంకరించారు. స్వామివారికి అభిషేక పూజలు చేశారు. భక్తులు స్వామివారిని దర్శించు కున్నారు. అనంతరం అక్కడే ఉన్న పంచముఖ ఆంజనేయస్వామిని భక్తులు దర్శించుకున్నారు. కార్యనిర్వాహులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం జరిగింది. అన్నమయ్య కీర్తనలతో భక్తులను అలరింపజేశారు.

## వైఎస్ఆర్ పార్టీ కార్మిక శాఖ కమిటీ సభ్యులకు సన్మానం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్మిక శాఖ ఉమ్మడి చిత్తూరు జిల్లా సెక్రటరీగా కాణిపాకం సురేష్ ను నియమించడం జరిగింది అని వైఎస్ఆర్ పార్టీ నాయకులు తెలిపారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్గా నీడిగంటి పవన్ కుమార్‌ను నియమించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తమ అనుచరులు సాయి, బిందు తేజ, లక్ష్మీ ప్రసాద్, సెల్వరాజ్, గణేష్, చిట్టి బాబు, ముని మాజీ శాసన సభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డిని కలిసి వారిని సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం మాజీ శాసన సభ్యులు వారు సురేష్ పవన్ లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం మాజీ చైర్మన్ అంజూర్ తారక శ్రీనివాసులు, ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వయ్యాల కృష్ణారెడ్డి,ఐబ్రి సుదర్శన్ రెడ్డి, పట్టణ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పగడాల రాజు, మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ పటాన్ ఫరీద్,యువత అధ్యక్షులు శ్రీవారి సురేష్, మాజీ కౌన్సిలర్ ఉత్తరాజి శరవణ కుమార్, కంట ఉదయ్ కుమార్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మధు రెడ్డి, ఆర్కాట్ల శేఖర్,పెరుమాల చౌదరి,జివికె రెడ్డి,జయ కృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బొజ్జలపై నిరాధారమైన ఆరోపణలు తగవు

- ఏపీ గిరిజన సలహా మండలి సభ్యులు ఎం.సుబ్బయ్య



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి జనసేన పార్టీ ఇంచార్జ్ కోట వినుత చంద్రబాబు తమ వద్ద పనిచేస్తున్న డ్రైవర్‌ని హత్య చేశారన్న నేరారోపణలుతో అరెస్ట్ అయ్యారు. మా ఎమ్మెల్యే సుధీరన్న పై నిరాధార ఆరోపణలు చేయటం తగదు అని. ఆంధ్రప్రదేశ్ స్టేట్ గిరిజన సలహా మండలి సభ్యులు ఎం.సుబ్బయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇంచార్జ్ కోట వినుత, కోట చంద్రబాబుతో పాటు మరో ముగ్గురిని కోట వినుత దగ్గర పనిచేస్తున్న డ్రైవర్ రాయుడును హత్య చేశారన్న ఆరోపణతో చెన్నై పోలీసులు అరెస్ట్ చేశారు. శనివారం రాత్రి చెన్నైలో కోర్టుకు తీసుకుని వెళ్లేటప్పుడు కోటా వినుత దంపతులు తమ తప్పేమీ లేదంటూ ఇదంతా కావాలనే ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి చేశారు అని ఆరోపించడంపై సోమవారం ఆంధ్రప్రదేశ్ గిరిజన సలహా మండలి సభ్యులు ఎం.సుబ్బయ్య పత్రిక ప్రకటన ద్వారా ఖండించారు. నేరారోపణలు వచ్చినప్పుడు దాన్ని నిరూపించుకునే బాధ్యత వారిదే అని అన్నారు. అలా చేయకుండా ఇతరులపై అబాండం మోపటం విడ్డూరంగా ఉందన్నారు. ఎమ్మెల్యే సుధీరన్న ఎలాంటి వారో నియోజకవర్గం ప్రజలందరికీ తెలుసన్నారు. అనవసరంగా తమ ఎమ్మెల్యే పై ఇలాంటి నిందలు వేస్తే ప్రజలే తిరగబడే పరిస్థితి వస్తుందన్నారు.

# సుపరిపాలనలో తొలి అడుగ కార్యక్రమంలో ఎమ్మెల్యే విజయశ్రీ



**సూళ్లూరుపేట.. మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం ఏడాది పాటు రాష్ట్రంలో చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలను గురించి ఇప్పటి వరకు చేసిన అభివృద్ధి గురించి ప్రజలకు తెలియజేయడం కోసం వాడ వాడల నిర్వహిస్తున్న సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి విశేష స్పందన వస్తుంది. ఈ కార్యక్రమంలో భాగంగా ఆదివారం పట్టణం లోని సాయినగర్లో ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ ఇంటింటికి వెళ్లి కరప త్రాలు అందించి వారికి ప్రభుత్వ పథకాలు అందాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అలాగే ప్రజల నుండి వచ్చిన విజ్ఞప్తులను స్వీకరించారు. ఈ సందర్భముగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలో భాగంగా సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు



అందిస్తూ కూటమి ప్రభుత్వం ప్రజలకు అండగా నిలుస్తుందని అన్నా రు. పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆకుతోట రమేష్ అధ్వర్యం లో జరిగిన ఈ కార్యక్రమంలో వాడ వాడల ఆమెకు మహిళలు ఘన స్వాగతం పలుకుతూ పూలమాలలు వేసి హారతులిచ్చి ఆమెకు ఘనంగా స్వాగతం పలికారు. పెద్ద సంఖ్యలో మహిళలు, టీడీపీ నేతలు ఆమె వెంట నడిచి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి నిండుదనం తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు పచ్చవ మాధవ నాయుడు, ముప్పాళ్ల శ్రీహరి రెడ్డి, టీడీపీ నేతలు పోలూరు శ్రీనివాసులు, ఈ.వి.సురేష్, సాయినగర్ బూత్ ఇంచార్జి పట్టుపల్లి రాజశేఖర్, శరవణ, గిరిరాయల్, జోగేశ్వర్ రావు, సుధాకర్ బూత్ కన్వీనర్లు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులు మరింత మెరుగ్గా చేపట్టాలి : కమిషనర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** నగరంలో పారిశుద్ధ్య పనులు మరింత మెరుగ్గా చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం నగరంలోని మాధవ నగర్, మధురా నగర్ తదితర ప్రాంతాల్లో ప్రజల నుండి అందిన పిర్యాదుల మేరకు పారిశు ద్ధ్య, ఇంజినీరింగ్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఉదయం 6గంటల్లోపే నగరంలోని అన్ని ప్రాంతాల్లో ఉన్న చెత్త కుప్పలు తొలగించాలని అన్నారు. వర్షాలు కురిసిన సమయంలో మురుగునీరు రోడ్లపైకి వస్తున్నాయని పిర్యాదులు వస్తున్నాయని ఆ కాలువలను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. కాలువల్లో చెత్త, మట్టి లేకుండా ఎప్పటికప్పుడు తొలగించేలా చూడాలని అన్నారు. రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. చెత్త తరించే వాహనాల రాకపోకల సమయాలను నమోదు చేసిన రికార్డులను కమిషనర్ పరిశీలిం చారు. కమిషనర్ వెంట డిఈ. రమణ, రెవెన్యూ ఆఫీసర్ రవి, సర్వేయర్ కోటేశ్వర్ రావు, శానిటరీ సూపర్ వైజర్ సుమతి, తదితరులు ఉన్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు



**తిరుమల, మేజర్ న్యూస్:** తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. సోమవారం ఉదయం విఐపి విరామ సమ యంలో ఎంపీ బైరెడ్డి శబరి, కర్ణాటక మంత్రి లక్ష్మీ హెబ్బా ల్కర్, మాజీమంత్రి అవంతి శ్రీనివాస్‌లు వేర్వేరుగా కుటుంబ సభ్యులతో కలిసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.

## సుపరిపాలనలో తొలి అడుగు... ఇంటింటికి మన ప్రభుత్వం



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** పట్టణంలోని 28 వవార్డు బృందమ్మ కాలనీలో సుపరి పాలనలో తొలిఅడుగు.. ఇంటింటికి మన ప్రభుత్వం కార్యక్రమం టిడిపి పట్టణ అధ్యక్షుడు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశాలు మేరకు ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజలకు తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఉచిత గ్యాస్ సిలిండర్లు, పెన్షన్లు, ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఇలాంటి సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు అందజేస్తున్నారన్నారు. ఈ పథకాలన్నీ ప్రజలకు అందుతున్నాయా లేదా అని ఇంటింటికి వెళ్లి అడిగి తెలుసుకున్నారు.. ఈ సందర్భంగా ప్రజలు కొన్ని సమస్యలను వారి దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ కంటా రమేష్, యూనిట్ ఇంచార్జ్ రమేష్ బాబు, బూత్ ఇంచార్జ్ భాస్కర్ గౌడ్, ఆనంద్ టిడిపి నాయకులు నాగరాజు గోపి, గుత్తా విజయ్ కుమార్ నాయుడు, చెంచయ్య తదితరులు పాల్గొన్నారు.

## శివయ్య సేవలో దేవాంగ సంఘం రాష్ట్ర నాయకులు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహ స్తీశ్వర స్వామి దేవస్థానంనకు సోమ వారం కాకినాడ జిల్లా పెద్దాపురం వాస్త వ్యులు ముప్పన వీర్రాజు. రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు ముప్పన శ్యామలాంబ. మాజీ మునిసిపల్ చైర్ పర్సన్ దంపతులు శ్రీకాళహస్తీశ్వర స్వామి దర్శనార్థం విచ్చేశారు. వారికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం యువజన విభాగం అధ్యక్షులు పులి రామచంద్ర స్వాగతం పలికి శ్రీకాళహస్తీశ్వర స్వామి ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు చేశారు. అనంతరం శ్రీ మృత్యుంజయ సన్నిధానం వద్ద వేద పండితులు చేత ఆశీర్వదించి, శ్రీకాళహ స్తీశ్వర స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించి, స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## జయలక్ష్మికి డాక్టరేట్



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** టిటిడి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ గోవిందరాజు స్వామి ఆర్ట్స్ కళాశాల కంప్యూటర్ సైన్స్ విభాగంలో అధ్యాపకురాలు ఎన్.జయలక్ష్మి డాక్టరేట్ ప్రధానం చేసినట్లు తంజావూర్ లోని ప్రిస్ట్ యూనివర్సిటీ పరీక్షల నియంత్ర ణాధికారి డాక్టర్ స్మితా ఎల్సా పీటర్ తెలిపారు. ఈమె ప్రిస్ట్ యూనివర్సిటీ, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో ప్రొఫెసర్ డాక్టర్ ఎస్ చాముండేశ్వరి పర్యవేక్షణలో రియల్ టైం అప్లికేషన్ ఆఫ్ కేస్ స్టడీస్ ఆఫ్ బిగ్ డేటా అనలిటిక్స్ అండ్ ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ అనే అంశంపై పరిశోధన చేశారు. ఇందు కు గాను ఎన్.జయలక్ష్మికి డాక్టరేట్ ప్రధానం చేసినట్లు వివరిం చారు. ఈ సందర్భంగా శ్రావణికి పలువురు కళాశాల అధ్యాప కులు, కుటుంబ సభ్యులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఉగ్గు మూడిలో శీతాలమ్మకు పొంగళ్ళు



**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని ఉగ్గు మూడి గ్రామంలో కొత్తగా నిర్మిం చిన శీతాలమ్మ ఆలయ ప్రతిష్ఠించి ఆమెకు సోమవారం భక్తి శ ద్ధలతో 40 రోజుల పాటు నియ మాలు పాటించి అనంతరం గ్రామ పొంగళ్ళు పెట్టి మొక్కును తీర్చు కున్నారు. వివరాల్లో కి వెలితే గత సంవత్సరం నుండి ఉగ్గు మూడి గ్రామంలో. సుమారు 8 మంది వరస మరణాలు సంభ వించడంతో ఆ గ్రామంలో ని ప్రజలు భయభ్రాంతాలకు గుర్తై సాయంకాలం 6 గంటలు దాటితే తలుపులు మూసుకుం టూరు. అంతే కాకుండ ఇందులో భాగంగానే ఊర్లో నెల రోజుల క్రితం 55 సంవత్సరాలు కలిగిన వ్యక్తి మరణించడంతో 'ఊర్లో దెయ్యం తిరుగుతుందని ఉగ్గు మూడి గ్రామ దేవత గంగమ్మ కు, నోరు కట్టేశారని, దీంతో మరి కొంత మంది చనిపోతారని మాంత్రికులు చెప్పారని మనం అందరం కలిసి గ్రామం చుట్టూ రాళ్ళు వేసుకుని గంగమ్మకు కట్టే సిన నోరు. విడిపించాలని దానికి లక్షలు ఖర్చు అవుతుందని ఓ వ్యక్తి పలికిన పలుకులకు గ్రామంలోని ప్రజలు భయాందోళనతో దిక్కులోచని స్థితిలో తున్నారు.



## పివికెఎన్ ప్రభుత్వ కళాశాలలో గరిమెళ్ళ జయంతి

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** పివికెఎన్. ప్రభుత్వ కళాశాలలో గరిమెళ్ళ సత్యనారాయణ జయంతి ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. పి. జీవన్ జ్యోతి మాట్లాడుతూ దేశం కోసం పోరాడిన మహనీయులలో గరిమెళ్ళ సత్యనారాయణ చిరస్మరణీయుడు అని,ఆయన రచించిన "మాకొద్దీ తెల్లదొరతనము" అనే గేయం ఆరోజుల్లో ప్రజలలో స్వతంత్ర కాంక్షను రేకెత్తించి, పోరాట స్ఫూర్తిని రగిలించిందని, అటువంటి మహనీయుల త్యాగాల గుర్తుచేసుకుని అందరూ దేశభక్తిని పెంపొందించుకోవాలని, విద్యార్థులు దేశాభివృద్ధికి పాటు పడాలని అన్నారు. తెలుగు అధ్యాపకులు డా. సి. చెన్నకేశవులు మాట్లాడుతూ.... స్వాతంత్ర్య పోరాటాన్ని సామాన్యులకు సైతం అర్థ అయ్యేలా పాటలు రాసి, పాడి ప్రజల్లో చైతన్యం తెచ్చిన ప్రజా గాయకుడు గరిమెళ్ళ అన్నారు. గోపిర్యా నాయక్ మాట్లాడుతూ... "మాకొద్దీ తెల్లదొరతనము గేయం " వింటూనే గరిమెళ్ళ గుర్తుకొస్తారన్నారు. జయచంద్రుడు మాట్లాడుతూ... గరిమెళ్ళ అనేకసార్లు జైలు పాలయ్యారని, లాఠీ దెబ్బలు తిన్నారని, వారి త్యాగాలను తెలుగుజాతి ఎప్పటికీ మరచిపోదు అన్నారు. రాజేష్ కుమార్ మాట్లాడుతూ... ఇటువంటి దేశభక్తుల జీవితాలు విద్యార్థులకు స్ఫూర్తి దాయకం అన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఉమాదేవి,రెడ్డిభాషా, చంద్ర, ఖాజాపీర్ విద్యార్థులు పాల్గొన్నారు.

## వాకాడు వెలుగు ఏపీఎంగా పోలమ్మ



**వాకాడు మేజర్‌న్యూస్ :** వాకాడు వెలుగు ఏపీఎం గా పోలమ్మ సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. రెండు సంవత్సరాలుగా వాకాడు ఏపీఎం ఖాళీగా ఉంది. నేపథ్యంలో బాలాయపల్లి మండలం నుంచి వాకాడు మండలానికి ఏపీఎం గా పోలమ్మను బదిలీ చేశారు. ఈ సందర్భంగా ఏపీఎం మాట్లాడుతూ పొదుపు సంఘాల సంబంధించి ఎలాంటి సమస్యలు వచ్చినా తన దృష్టికి తీసుకురావాలన్నారు. స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులు నగదు రహిత లావాదేవులపై పూర్తిగా దృష్టి సారించాలన్నారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పోషించాలి

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** ప్రతి ఒక్కరూ చెట్లను నాటి వాటిని పోషించాలని తిరుమలయ్య పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు



చా మండేశ్వరి కోరారు. సోమవారం మండలంలోని తిరుమలయ్య పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో చెట్లు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీనివాసులు రెడ్డి, మాజీ సర్పంచ్ మొగులయ్య, లోకనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీసీల హక్కులను సాధించుకుందాం

**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్ :** రాజ్యాంగబద్ధంగా బీసీలకు రావాల్సిన హక్కులను మనమంతా కలిసికట్టుగా ఉండి సాధించుకుందాం అని రాష్ట్ర టిడిపి బీసీ సాధికార కమిటీ సభ్యులు జగన్నాథం తెలిపారు.



సోమవారం రచయిత గౌరీ శంకర్ రచించిన బహుజన గణ మన పుస్తకాన్ని జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద జగన్నాథం తో పాటు బీసీ సంఘం నేతలు ఆవిష్కరించారు. అనంతరం నాయి బ్రాహ్మణుల వద్దకు వెళ్లి వారికి పుస్తకంలోని వివరాలను సవివరంగా తెలియజేసి వారికి పంచి పెట్టడం జరిగింది. అనంతరం ధోబి ఘాటు వద్దకు వెళ్లి కులవృత్తిపై జీవనాధారం కొనసాగిస్తున్న మీ బతుకులు లో మార్పు తీసుకొచ్చేందుకు ఈ పుస్తకం ఎంతో ఆధారపడుతుందని వారికి వివరించారు. జగన్నాథం మాట్లాడుతూ స్థానిక సంస్థలలో సమస్థానాలు యువకు తప్పదని, ప్రాధేయపడే స్థితి నుంచి మన పాత్ర మనం తెలుసుకుందామని పిలుపునిచ్చారు. ఆధిపత్య వర్గాల నాయకత్వంలో మన నాయకత్వం వెతుక్కోవడమేంటి అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంఘం నేతలు అమర్నాథ్, కిషోర్, రామారావు, వెంకటేష్ పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో అవకతవకలపై విచారణ చేయాలి

**గూడూరు, మేజర్‌న్యూస్ :** నియోజకవర్గ పరిధిలో అభివృద్ధి మాటున జరుగుతున్న అవకతవకలపై సమగ్ర విచారణ జరిపించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనాకు విజ్ఞప్తి



చేశారు. సోమవారం ఉదయం సబ్ కలెక్టర్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు నియోజకవర్గంలో అభివృద్ధి మాటున జరుగుతున్న దోపిడీని అధికారులు పట్టించు కోవడం లేదని ఆరోపించారు. ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతున్నా అధికారులు కళ్ల మూసుకుని ఉండడంపై పలు ఆరోపణలు ఉన్నాయని విమర్శించారు. ప్రకృతి వనరుల దోపిడీపై విజిలెన్స్ విచారణ .రిపించాలన్నారు. నియోజకవర్గంలోని చిల్లకూరు కోట వాకాడు మండలాల్లో జరిగిన సిలక అక్రమ మైనింగ్ వీటన్నిటిపై విజిలెన్స్ అధికారులతో విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు పంట శ్రీనివాసులురెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చిల్లకూరు వేమయ్య, సుబరామ రాజు ,బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఫొటో జర్నలిస్ట్ శివ కుమార్ పై దాడి చేసిన వారిపై చర్యలు చేపట్టండి

**– జర్నలిస్టు పిల్లలకు ప్రైవేటు పాఠశాల రాయితీని కల్పించండి....**
**– జాయింట్ కలెక్టర్, జిల్లా ఎస్పీను కలసిన జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ...**



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** సమాజ అభివృద్ధి నాలుగవ స్తంభం లాగా ఉన్న జర్నలిస్టులపై రోజురోజుకి దాడులు అధికమవుతున్నాయని దాడులను అరికట్టేందుకు ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకునే విధంగా చొరవ చూపాలని అలాగే జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాల కళాశాలలో 50 శాతం రాయితీని కల్పించాలని కోరుతూ సోమవారం జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీపతితో పాటు జిల్లా నాయకులు జిల్లా జాయింట్ కలెక్టర్ విద్యాధరితో పాటు జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు లను కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు జాన్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఫైరోజ్ భాషలు మాట్లాడుతూ... జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పల లక్ష్మణ్ , రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు రవితేజ, లక్ష్మీపతి ల ఆదేశాల మేరకు జిల్లా సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్, ఎస్పీలను కలిసి కలెక్టర్ వినతిపత్రం ఇవ్వడం జరిగింద న్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో నిత్యం జర్నలిస్టులపై దాడులు జరుగుతూనే ఉన్నాయని, సమాజాభివృద్ధిలో నాలుగు స్తంభంగా ఉన్న పాత్రికేయులపై వరుసగా జరుగుతున్న దాడులను అరికట్టి పత్రికా స్వేచ్ఛను కాపాడాలని కోరుకుంటున్నాం అన్నారు. అలాగే గత వారం బంగారుపాళ్యం నందు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పర్యటనలో న్యూస్ కవరేజ్ నిమిత్తం వెళ్లిన ఆంధ్రజ్యోతి స్టాఫ్ ఫోటోగ్రాఫర్ శివాపై అక్కడి వైసిపి అల్లరి మూకలు దాడి చేయడం దారుణమని తక్షణం అతనిపై దాడి చేసిన వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జర్నలిస్టు అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో కోరామన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ జిల్లా ఉపాధ్యక్షులు జ్ఞాన ప్రకాష్, జిల్లా కార్యదర్శి కే లక్ష్మయ్య, నాయకులు లోకేష్,కరుణ కుమార్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడి కాకుండా ఇష్టపడి చదివే వాళ్ళం...

**– ఆత్మీయ సమావేశంలో పూర్వ విద్యార్థులు...**



**చిత్తూరు బ్యూరో, మేజర్ న్యూస్:** సుమారు 25 సంవత్సరాల క్రితం ఉన్న చదువుకు నేటి చదువుకు చాలా వ్యత్యాసం ఉందని అప్పట్లో తాము అందరు చదువును ఇష్టపడి చదివే వాళ్ళమని కష్టపడి చదివే వాళ్ళు కాదని శాంతిపురం మండలం సోగడబల్ల జిల్లా పరిషత్ పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు. శాంతిపురం మండలం సోగడబల్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2000-2001 వ సంవత్సరంలో చదువుకున్న 10 వ తరగతి విద్యార్థిని విద్యార్థులు అప్పటి ఉపాధ్యాయులతో కలిసి గత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ పూర్వ విద్యార్థిని విద్యార్థుల అందరి సహకారాలతో ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ఎక్కడెక్కడో ఉద్యోగరీత్యా స్థిరపడ్డ విద్యార్థిని విద్యార్థులందరూ ఒక్కచోటకు చేరి ఆత్మీయ సమావేశంలో అందరూ కలుసుకొని తమ హావభావాలను పంచుకోవడం చాలా సంతోషంగా గడిపారు. ముఖ్యంగా ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయులు అయినా మునికృష్ణ నాయుడు తోపాటు మరికొందరిని ఘనంగా సన్మానించారు అలాగే ప్రస్తుత పాఠశాల ప్రధానోపాధ్యాయులైన ధనంజయులు సన్మానించిన పూర్వ విద్యార్థులు ఏ పాఠశాలలో చదివిన తాము నేడు అందరితో కలిసి ఇలా వయసు మళ్ళీ కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు అప్పట్లో తామందరం పాఠశాల అంటే ఎగబడి కిలోమీటర్ల పొడుగునా నడిచి ఇష్టపడి చదివే వాళ్ళమన్నారు నేటి సమాజంలో విద్య ఒక ఉద్యోగం లాగా మారిందని ప్రస్తుత విద్యార్థిని విద్యార్థులు విద్యను కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని తమ ఆశిస్సున్నట్లు తెలిపారు.

## న్యాయ చట్టాలపై విద్యార్థులకు అవగాహన



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** చిన్న బజారు వీధిలో ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం న్యాయ చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ న్యాయవాదులు మనోజ్ కుమార్, మల్లీశ్వరి హాజరై స్త్రీల పట్ల దాడులు వాటి నివారణ ఉపాయాలు చట్టాల ద్వారా పరిరక్షణ అన్న అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాఠశాల ఎస్ఎంసి చైర్మన్, లీగల్ మహిళా కన్వీనర్ రేవతి మాట్లాడుతూ నిర్భయ అభయ చట్టాలని అర్థం చేసుకోవాలని సూచించారు. ఎన్సిసి ఉపాధ్యాయురాలు భారత మాట్లాడుతూ నేడు సమాజంలో మహిళల పట్ల జరుగుతున్న లైంగిక దాడులను వివక్షతను ప్రతి ఒక్కరు అర్థం చేసుకోవాలన్నారు.అనంతరం ర్యాలీ నిర్వహించి పాఠశాల చుట్టుపక్కల ప్రాంతాలలో మహిళలకు చట్టాల అవగాహన కల్పించారు.



## అంతర్రాష్ట్ర దొంగ అరెస్టు

**- 5 తులాలు బంగారు, 1 కేజీ వెండి ఆభరణాలు స్వాధీనం**

**కుప్పం, మేజర్‌న్యూస్:** అంతర్రాష్ట్ర దొంగను అరెస్ట్ చేసి అతని వద్ద నుండి బంగారు, వెండి ఆభరణాలు స్వాధీనము చేసుకొన్నట్లు డీఎస్పీ పార్థసారథి తెలిపారు. కుప్పం డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చిత్తూరు జిల్లా ఎస్పీ మనికంట చందోలు ఆదేశాల మేరకు, కుప్పం సబ్-డివిజనల్ ఆఫీసర్ పర్యవేక్షణలో, కుప్పం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో గుడుపల్లి ఎస్సై శ్రీనివాసులు వారి సిబ్బంది కుప్పం పరిసర ప్రాంతాలలో జరుగుతున్న నేరాల పై ప్రత్యేక బిఎన్ఎస్ కేసులో నిందితుడు శక్తివేలు (వయస్సు 36 సం., డ్రైవర్, కరుంబూర్ (గ్రామం, తిరుపత్తూరు జిల్లా, తమిళనాడు) అను అతనిని అరెస్ట్ చేసి రిమాండుకు తరలించినట్లు తెలిపారు. జూలై 11వ తేది ముద్దాయి శక్తివేలును పోలీస్ కస్టడీకి తీసుకొని విచారించగా ముద్దాయి చెప్పిన నేర ఒప్పుదల ప్రకారము తాను గుడుపల్లి, రాల్లబూదుగూరు, రామకుప్పం పోలీస్ స్టేషన్ పరిధులలో నాలుగు ఇళ్ళలో దొంగతనాలు చేసినట్లు, దొంగిలించిన బంగారు, వెండి నగలు తమిళనాడు రాష్ట్రంలోని తిరుపూర్ పట్టణంలో ఉన్న రాజలక్ష్మి జ్యువెలరీ షాపు వద్ద అమ్మినట్లు తెలిపాడనీ చెప్పారు.ముద్దాయి శక్తివేలును తీసుకొని తమిళనాడు రాష్ట్రంలోని తిరుపూర్ కు వెళ్ళి బంగారు ఆభరణాలు సుమారు 5 తులాలు, వెండి ఆభరణాలు సుమారు 1 కేజీ రికవరీ చేయడమైనదనీ వారు తెలిపారు.ముద్దాయి శక్తివేలు పై కుప్పం పోలీస్ స్టేషన్ – 5, వి.కోట పోలీస్ స్టేషన్ లో – 3 కేసులు,బైరెడ్డిపల్లి 2 కేసులు నమోదయినట్లు తెలిపారు.తమిళనాడు రాష్ట్రంలో సైతం ఊత్తంగిరి, పెరుంబారై, కోయంబత్తూరు, తిరుపూరు మరియు వివిధ పోలీస్ స్టేషన్ లలో ఇతని పై కేసులు నమోదైనట్లు వారు తెలిపారు.ఈ కేసు చేదించడంలో కీలకంగా పనిచేసిన వారికి డీఎస్పీ అభినందించి ప్రశంసా పత్రాలు, నగదు రివార్డులను అందించారు.

## 1ఎం1బి ఫ్యూచర్ రెడీ ఇన్స్టిట్యూషన్‌గా కుప్పం ఇంజనీరింగ్ కళాశాల

**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం ఇంజనీరింగ్ కళాశాల



(స్వయంప్రతిపత్తి)1ఎం1బి (వన్ మిలియన్ ఫర్ వన్ బిలియన్) సంస్థతో అవగాహన ఒప్పందం (ఎంఓయు) చేసుకొని 1ఎం1బి ఫ్యూచర్ రెడీ ఇన్స్టిట్యూషన్‌గా మారిందనీ ఇంజనీరింగ్ కళాశాల వైస్ చైర్మన్ డాక్టర్ ఎస్. సునీల్ తెలిపారు. 1ఎం1బి ఐక్యరాజ్యసమితిచే గుర్తింపు పొందిన లాభాపేక్షలేని సంస్థ, ఇది విద్య సంస్థను 1ఎం1బి ఫ్యూచర్ రెడీ ఇన్స్టిట్యూషన్గా మార్చడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ సహకారంతో పరిశ్రమ-సమలేఖనం చేసిన నైపుణ్య అభివృద్ధి, విద్యార్థులకు మెరుగైన ప్లేస్మెంట్ కల్పించడంతోపాటు గ్లోబల్ ఎక్స్పోజర్ పై దృష్టి పెట్టడానికి అవకాశం లభిస్తుంది. 2014లో స్థాపించబడిన 1ఎం1బి ఐక్యరాజ్యసమితి ఐసిఓఎస్ఓసి ప్రత్యేక సంప్రదింపుల హోదాను కలిగి ఉందన్నారు.

# వెబ్ ల్యాండింగ్ ప్రక్రియను ఆర్డీఓలు స్వయంగా పర్యవేక్షించాలి

**రీ సర్వే పూర్తయిన గ్రామాలకు సంబంధించి ఆర్ఓఆర్‌లను వెంటనే పబ్లిష్ చేయాలి**

**వృద్ధులు, వికలాంగులకు నెలాఖరు లోపు ఇంటింటి రేషన్ పంపిణీ పూర్తి చేయాలి**

**సిడిపిఓలతో సమన్వయం చేసుకొని అంగన్వాడీలకు రేషన్ సరుకులు అందేలా తహసీల్దారులు చర్యలు చేపట్టాలి**

**పిజిఆర్ఎస్‌కు సంబంధించి బియాండ్ ఎస్ఎల్ఏ ఉన్న దరఖాస్తులను నిర్దేశిత కాలం లోపు పరిష్కరించాలి... జాయింట్ కలెక్టర్ విద్యాధరి**



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** వెబ్ లాండింగ్ ప్రక్రియను తహశీల్దార్‌లతో సమన్వయం చేసుకొని ఆర్డీఓలు స్వయంగా పర్యవేక్షించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి ఆదేశించారు.సోమవారం జిల్లా సచివాలయంలోని జేసీ చాంబర్ నుండి పీజిఆర్ఎస్ దరఖాస్తుల పెండెన్సీ, ఇంటి పట్టాలు, సీసీఆర్‌సి కార్డులు పంపిణీ, జాయింట్ ఎల్‌పిఎంలపై డిఆర్ఓ మోహన్ కుమార్‌తో కసి ఆర్డీఓలు, తహశీల్దార్లతో జేసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జెసి మాట్లాడుతూ వెబ్ ల్యాండింగ్ సంబంధించి తహశీల్దార్ల నుండి ఒరిజినల్ ఫైల్స్ ని తెప్పించుకొని ఆర్డీవోలు తమ కార్యాలయంలో స్వయంగా పరిశీంచి కలెక్టరేట్‌కు పంపాలన్నారు. ఈ ప్రక్రియకు అదనపు సిబ్బంది అవసరమైతే మండలాల నుండి సిబ్బంని కేటాయించుకోవాలాన్నారు. అర్జిదారుల ను పదేపదే కార్యాలయాల చుట్టూ తిప్పుకోకుండా స్లాట్లు ఇచ్చి దరఖాస్తులను స్వీకరించాలన్నారు. రీ సర్వేకు సంబంధించి జిల్లాలో మొదటి దశలో 31 గ్రామాలలో ప్రక్రియ చేపట్టడం జరిగిందని, రీ సర్వే పూర్తి అయిన గ్రామాలకు సంబంధించి ఆర్ఓఆర్‌లను ఆర్డీవోలు వెంట నే పబ్లిష్ చేయాలని, మిగిలిన గ్రామాలలో తహశీల్దార్లతో సమన్వయం చేసుకొని ఆరీఓలు నెలాఖరు లోపు 13 నోటిఫికేషన్ పూర్తి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదే శాల మేరకు గత రెండు నెలల నుండి ఎఫ్ పి షాపుల వద్దనే రేషన్ పంపిణీ చేపట్టడం జరిగిందని, సివిల్ సప్లై అధికారులు డీలర్లతో సమీక్ష చేసుకొని వృద్ధులు, వికలాం గులకు ఇంటింటి రేషన్ పంపిణీ ఈ నెలాఖరులోపు పూర్తి చేయాలని ఆదేశించారు. అంగన్వాడి స్కూల్‌లకు రేషన్ పంపిణీలో భాగంగా డీఎస్ఓ, డిఎంలు స్టేజ్-2 కాంట్రాక్టర్ల ద్వారా నెలాఖరు లోపు రేషన్ పంపిణీకి చర్యలు చేపట్టాల న్నారు. మండలాలలో తహశీల్దార్లు సిడిపిఓలతో సమన్వయం చేసు కొని రేషన్‌అందని అంగన్వాడి కేంద్రాలను ఎఫ్‌పి షాపులతో మ్యాపింగ్ చేసి రేషన్ అందించాలన్నారు. మ్యుటేషన్ సంబం ధించి బిఎండ్ ఎస్ఎల్ఎ స్థాయిలోని దరఖాస్తులను వెంటనే పరిష్కరిం చాలని ఆదేశించారు. పిజిఆర్ఎస్ ద్వారా అందే ప్రతి దరఖాస్తును తహ శీల్దారులు నిర్దేశిత కాలంలోపు పరిష్కరించాలని, సిసిఆర్సి కార్డుల పంపిణీ వచ్చేవారం లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. ఇంటి పట్టా కొరకు అందిన దరఖాస్తులను పరిశీ లించి అర్హులైన లబ్ధిదారులు గుర్తించి, ఇంటి పట్టా మంజూరు కొరకు సిఫార్సు చేయాలని ఆదేశించారు. జీవో ఎంఎస్ 30ద్వారా భూమి ఆక్రమించుకున్న వారిలో అర్హులైన లబ్ధిదారులకు భూమి క్రమబద్ధీకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. తహశీల్దార్లు గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి జాయింట్ ఎల్‌పిఎం దరఖాస్తులను పురస్క రించాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు డిస్ట్రిక్ట్ ల్యాండ్స్ అండ్ సర్వే ఏడి జయరాజ్, డీఎస్ఓ శంకరన్, డిప్యూటీ కలెక్టర్లు అనుపమ, విజయలక్ష్మి, కలెక్టరేట్ సెక్షన్ సూపర్ ఇంటెండెంట్‌లు పాల్గొన్నారు.

## ఏపీ ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కె.గిరిబాబు

**తిరుపతి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా తిరుపతికి చెందిన సీనియర్ ఫోటో జర్నలిస్ట్ కాళహస్తి గిరిబాబు (మనం) రెండో సారి ఎన్నికయ్యారు. ఆదివారం విజయవాడలోని ఏపీడబ్ల్యూజే కార్యాలయంలో జరిగిన సంఘం రాష్ట్ర సర్వ సభ్య సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకు న్నారు. కాళహస్తి గిరిబాబు ఉపాధ్యక్షులుగా చిత్తూరు చెందిన ఎస్.శివకుమార్ (ఆంధ్రజ్యోతి) సంయుక్త కార్యదర్శిగా ఎన్నుకున్నారు నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు తిరుపతి జిల్లా ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు కే రాధాకృష్ణ కార్యదర్శి ఆర్.లావణ్య కుమార్‌లు తిరుపతి జిల్లా ఫోటో కమిటీ సభ్యులు అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు.



## పౌర సేవలు సరళ తరానికి పురమిత్ర, మనమిత్ర

**కుప్పం, మేజర్‌న్యూస్:** పౌర సేవలను మరింత సరళతరంగా అందించాలన్నదే పురమిత్ర-మనమిత్ర యాప్‌ల ఉద్దేశమని మునిసిపల్ కమిషనరు వి.శ్రీనివాసరావు అన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా నేరుగా పౌర సేవలు పొందాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉద్దేశమని, అందులో భాగంగానే ఎంతో ప్రతిష్టాత్మకంగా వాట్సప్ గవర్నెన్స్ తీసుకొచ్చారన్నారు. పురమిత్ర - మనమిత్ర యాప్ ద్వారా ప్రజల ముంగటికే పౌర సేవలు అందించారని చెప్పారు.ప్రభుత్వం ప్రవేశ పెట్టిన "పురమిత్ర, మనమిత్ర" యాప్‌ను కుప్పం మున్సిపాలిటీలోని ప్రజలు ఉపయోగించడం వలన వారి యొక్క ప్రాపర్టీ ట్యాక్స్, వాటర్ చార్జేస్, టెడ్ లైసెన్స్ యొక్క వివరాలు, ఇతర పురసేవలు, చెల్లింపులు చేయడానికి కార్యాలయముకు వెళ్ళకుండా "పురమిత్ర యాప్, మనమిత్ర యాప్ ద్వారా ఏ సమయములోనైనా రియల్ టైం వివరాలను ప్రజలు తెలుసుకొని ఈ యాప్ ద్వారానే చెల్లింపులు కూడా చేసుకోవచ్చును కుప్పం పురపాలక సంఘం ప్రజలకు విజ్ఞప్తి చేశారు.కావున ఈ విషయాన్ని గమనించి ప్రజలందరూ పురమిత్రయాప్, మనమిత్ర వాట్సాప్ 9552300009 సేవలను వినియోగించుకోవాలని మరియు యాప్‌ను డౌన్‌లోడ్ చేసి రిజిస్ట్రేషన్ చేయుటకు మునిసిపల్ సిబ్బంది వచ్చినపుడు ప్రజలు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు.

## తిరుపతి రైల్వే యార్డ్‌లో ఖాళీ భోగికి అగ్నిప్రమాదం

**తప్పిన పెనుప్రమాదం**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి రైల్వే స్టేబ్లింగ్ యార్డ్‌లో ఖాళీగా ఉన్న హిసార్-తిరుపతి స్పెషల్ రైలు బోగీకి అగ్నిప్రమాదం సంభ వించింది. ఒక్క బోగీ పూర్తిగా కాలిపోగా, ప్రక్కనున్న రాయలసీమ ఎక్స్‌ప్రెస్‌కు స్వల్ప నష్టం జరిగింది. ఆ సమయంలో రైలులో ప్రయాణికులు లేనందున పెనుప్రమాదం తప్పింది. అక్కడున్న రైల్వే అధికారులు, అగ్నిమాపాక సిబ్బంది వెంటనే మంటలను అదుపులోకి తీసుకుని పెద్ద ప్రమాదం తప్పించారు. రైల్వే రాకపోకలపై ఎలాంటి ప్రభావం లేదు.

జనం కోసమే సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 43 వినతులు: కమిషనర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 43 వినతులు వచ్చాయని కమిషనర్ మౌర్య తెలిపారు. సోమవారం నగర పాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఫోన్ ద్వారా 15 మంది తమ సమస్యలు తెలుపగా, 28మంది నేరుగా వచ్చి వినతులు సమర్పించారు. వార్డుల్లో సమస్యలు పరిష్కరించాలని డిప్యూటీ మేయర్ ఆర్.సి.ముని కృష్ణ కోరారు. సంజయ్ గాంధీ కాలనిలో మురుగు నీటి కాలువలు శుభ్రం చేయాలని, కొర్లగుంట, మధురా నగర్‌లో సి.సి.రోడ్లు ఏర్పాటు చేయాల ని, సుందరయ్యనగర్‌లో చెట్ల కొమ్మలు తొలగించాలని, వ్యాంగుల పింఛన్ ఇప్పించా లని, కోటకొమ్మల వీధి లోని అన్నమయ్య హెటల్ వద్ద పరిసరాలు శుభ్రం చేయించా లని, గిరిపురం మెయిన్ రోడ్డు నందు కాలువ పూడిక తీసి నిర్మాణం చేయాలని, శివజ్యోతి నగర్‌లోనీ ఖాళీ స్థలం కోర్టులో ఉన్నా కొంతమం అక్రమంగా నిర్మాణాలు చేస్తున్నారు న్యాయం. చేయాలని, హెూమ్ స్టేల పేరుతో నగరంలోని రోడ్లపై పార్కింగ్ చేయడంతో ఇబ్బందులు వస్తున్నాయని, నెహ్రూ నగర్ నందు డీకేటి భూమిలో నిర్మాణాలు చేస్తున్నారు అడ్డుకోవాలని, తిమ్మినాయుడు పాలెంలో తెలుగుగంగ నీరు ఇప్పించాలని, పారిశుద్ధ్యం మెరుగ్గా చేపట్టాలని కోరారు. తిలక్ రోడ్డులోనీ మ్యాన్ హెూల్ పక్కన ఉన్న గుంట పూడ్చాలని, సంజయ్ గాంధీ కాలనిలో స్క్రాప్ షాప్ వలన పెద్ద శబ్దాలతో ఇబ్బందిగా ఉందని పరిష్కరించాలని కోరారు. ఆయా సమస్యలను విభాగాల వారికి పంపి వెంటనే పరిష్కరించాలని ఆదేశించామని అదనపు కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెం డెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, గోమతి, రెవెన్యూ అధికారులు రవి, డీసీపీ ఖాన్, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర, హార్టికల్చర్ ఆఫీసర్ హరికృష్ణ, డిఈలు, ఏసిపిలు, శానిటరీ సూపర్ వైజర్లు ఉన్నారు.



విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.
పూతలపట్టు నియోజకవర్గం :
1.బంగారుపాళ్యం, 2.పూతలపట్టు
కుప్పం నియోజకవర్గం :
1. రామకుప్పం.
పలమనేరు నియోజకవర్గం :
1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116

## కోటా వినుత చంద్రబాబు చేసిన ఆరోపణలు తగవు



**ఏర్పేడు మేజర్‌న్యూస్:** జనసేన పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం మాజీ ఇంచార్జ్ కోట వినుత చంద్రబాబు దంపతులు శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల శుద్ధి రెడ్డిపై చేసిన ఆరోపణలు తగవని, వాటిని నమ్మే పరిస్థితుల్లో నియోజకవర్గ ప్రజలు లేరని ఏర్పేడు మండలం టిడిపి నాయకులు పేర్కొన్నారు.. ఏర్పేడు మండల కేంద్రంలో సోమవారం సాయంత్రం టిడిపి సీనియర్ నేతలు విలేకరులు సమావేశాన్ని నిర్వహించారు.. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ వినుత డ్రైవర్ శ్రీనివాసులు అలియాస్ రాయుడు హత్యకు గురైన విషయం అందరికీ తెలిసిందే.. ఈ ఘటనపై చెన్నై పోలీసులు జనసేన పార్టీ నాయకులను అరెస్ట్ చేశారు ఈ క్రమంలో వినుత చేసిన ఆరోపణలు తగవని నాయకుల తీవ్రంగా ఖండించారు.. వాటిని నమ్మే పరిస్థితిలో నియోజకవర్గ ప్రజలు లేరని పేర్కొన్నారు.

## సోషల్ మీడియాలో పవన్ కళ్యాణ్ పై పోస్టులు చేసిన వారిపై అరెస్ట్ చేయండి

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పై సోషల్ మీడియా వేదికగా అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలి అని శ్రీ కాళహస్తి జనసేన జిల్లా కార్యదర్శి కొట్టేసాయి కోరారు. ఈ సందర్భంగా ఆయన కాళహస్తి ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ సిఐడి గోపికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పై సోషల్ మీడియా వేదికగా కొన్ని పార్టీలకు చెందిన సంస్థలు వారు శ్రీకాళహస్తి జనసేన పార్టీలో జరిగిన దురదృష్ట ఘటనలపై పవన్ కళ్యాణ్ ని ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని శ్రీకాళహస్తి 1టౌన్ సీఐకి పిర్యాదు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ నాయకులు కుమార్, మహేష్, గరికపాటి చంద్ర, కవిత,పేట చంద్ర,పేట చిరంజీవి, పగడాల ప్రతాప్, ఈర్ల చిరంజీవి, సురేష్, బద్రి, మోహన్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



## స్విమ్స్ ఆధ్వర్యంలో తొగరాముడి, దొరవారిసత్రంలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్

**దొరవారిసత్రం మేజర్‌న్యూస్ :** టీటీడీకి చెందిన తిరుపతి శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ(స్విమ్స్) ఆధ్వర్యంలో సోమవారం దొరవారిసత్రం మండల కేంద్రంలోని పిహెచ్ సితోపాటు తొగరాముడి పిహెచ్ సిలో ఉచిత మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో రెండు పింక్ బస్సుల ద్వారా క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాలు,మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతున్నాయి.బిపి,షుగరు పరీక్షలతోపాటు పింక్ బస్సులో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు,మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు మామోగ్రామ్,గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిర్ధారణ కోసం పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు.మహిళలు, పురుషులు విశేషంగా విచ్చేసి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నారు.పింక్ బస్ క్యాంపులు జరిగే పిహెచ్సీలు జులై 15న గొట్టిప్రోలు,పేర్నాడు. జులై 17న తడ,రామాపురం.జులై 18న మల్లాం, ఈశ్వరవాక.స్విమ్స్ డైరెక్టర్ కమ్ వైస్ చాన్సలర్ డాక్టర్ ఆర్వీ కుమార్ ఆదేశాల మేరకు కమ్యూనిటి మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ కె.నాగరాజ్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమాల్లో తొగరాముడి వైద్యాధికారులు డాక్టర్ తరుణ్ సాయి కుమార్, డాక్టర్ నవీన,దొరవారిసత్రం వైద్యాధికారి డాక్టర్ వి.చైతన్య,స్విమ్స్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ చైతన్యభాను,డాక్టర్ హరిత,పిహెచ్ ఎన్ నాగమణి, హెచ్వి పెంచులమ్మ, సూపర్వైజర్లు జనార్ధనయ్య, విజయలక్ష్మి,వెంకటేశ్వర్లు,ఏఎన్ఎం సబిత,ఎంఎల్ హెచ్ పిలు,ఆశా వర్కర్లు,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## మాదకద్రవ్యాల నిరోధంపై గోడపత్రిక ఆవిష్కరణ

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** ఎస్వియు లోని స్టూడెంట్ వెల్ఫేర్, కల్చరల్ అఫైర్స్ విభాగం ఆధ్వర్యంలో ఈ నెల 16 నుంచి 23 తేదీ వరకు మాదకద్రవ్యాల నిరోధంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఉపకులపతి ఆచార్య అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు తెలిపారు. ఈ మార్కు సోమవారం విసి ఛాంబర్ లో గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని డైరెక్టర్ ఆచార్య మురళీధర్, కోఆర్డినేటర్ డాక్టర్ పత్తిపాటి వివేక్ వారం రోజులపాటు ఎస్వియు, వివిధ కళాశాలలతో పాటు, అనుబంధ కాలేజీల్లో కూడా డ్రగ్స్ రహిత సమాజం కోసం నిర్వహిస్తారని తెలిపారు.



## ప్రజా సంక్షేమమే సీఎం చంద్రబాబు లక్ష్యం

**మండల అధ్యక్షులు గుజ్జలపూడి విజయ్ కుమార్ నాయుడు**
**- కొత్తచెరువు లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న విజయ్ కుమార్ నాయుడు తేదేపా నేతలు**



**ఓజిలి, మేజర్‌న్యూస్:** ప్రజా సంక్షేమమే సీఎం నారా చంద్రబాబు నాయుడు లక్ష్యమని మండల అధ్యక్షులు గుజ్జలపూడి విజయ్ కుమార్ నాయుడు పేర్కొన్నారు. సోమవారం మండలంలోని కొత్తచెరువు గ్రామంలో కూటమి ఏడాది పాలన సందర్భంగా భీమవరం ఉదయ్, కృష్ణమ్మ నాయుడు, వెంకటసుబ్బరాయుడు ఆధ్వర్యంలో సుపరిపాలన తొలి కదుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విజయ్ కుమార్ నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఇంటింటికి వెల్లి కూటమి ప్రభుత్వం పాలన విజయాలను ప్రజలకు వివరించారు. అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగాగడపగడపకు తిరుగుతూ చేసిన అభివృద్ధిని, చేయబోయే అభివృద్ధిని గురించి ప్రజలకు వివరించారు.అనంతరం వారు మాట్లాడుతూ ఇప్పటికే ఉచితంగా సిలిండర్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఇంట్లో ఎంతమందైతే పిల్లలు ఉంటారో వారందరికీ తల్లికి వందనం పథకంలో భాగంగా నగదును జమ చేయడం జరిగిందన్నారు. గత పాలకులు ఆర్థిక విధ్వంసం సృష్టించిన.ఇచ్చిన హామీలు అమలు చేయడంలో ఎక్కడా కూడా రాజీ లేకుండా ప్రభుత్వం ముందుకి వెళ్తుందని వారు కొని ఆడారు.గత వైసీపీ పరిపాలన అరాచక పరిపాలనని, రాష్ట్రాన్ని అప్పులు పాలు చేసిందని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని గత పాలకులు బటన్ నొక్కుడు మోసాలతో అందరిని మోసం చేస్తే.విధ్వంసం, అప్పులతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తేఆ విధ్వంసం నుండి కోలుకోవడానికి సంవత్సర కాలం పట్టిందని.విధ్వంస విధానాలను గాడిలో పెడుతూనే ప్రజలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందని మండల అధ్యక్షులు గుజ్జలపూడి విజయ్ కుమార్ నాయుడు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు అభిమానులు మహిళలు,మ పాల్గొన్నారు.

## విద్యతో ఉజ్వల భవిష్యత్తు.. ప్రముఖ సంఘ సేవకులు డాక్టర్ కోటేశ్వరబాబు



**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** విద్యతో ఉజ్వల భవిష్యత్తు సాధ్యమని ప్రముఖ సంఘ సేవకులు, ఆంధ్రశ్రీ అవార్డు గ్రహీత, ఏపీడబ్ల్యుజే రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబు అన్నారు. శ్రీకాళహస్తి పట్టణం చెంచులక్ష్మీ కాలనీలోని ప్రభుత్వ మోడల్ ప్రైమరీ పాఠశాల విద్యార్థులకు సోమవారం విద్యాసామగ్రిని పంపిణీ చేశారు. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాతృమూర్తి బొజ్జల బృందమ్మ జన్మదినాన్ని పురస్కరించుకుని విద్యాసామగ్రీ పంపిణీ కార్యక్రమం చేపట్టిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో చెంచులక్ష్మీ కాలనీలోని పాఠశాలలో 65 మంది విద్యార్థిని విద్యార్థులకు నోటుపుస్తకాలు, పలకలు వంటి విద్యాసామగ్రిని అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ కోటేశ్వరబాబు మాట్లాడుతూ చదువుకు పేదరికం అడ్డుకాదన్నారు. ఉన్నత చదువులు చదువుకుని జీవితంలో గొప్పస్థాయికి ఎదగాలన్నారు. చదువుతో గౌరవం, విలువలు లభిస్తాయని తెలిపారు. కష్టంగా కాకుండా ఇష్టపడి చదివి భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలన్నారు. తద్వారా కన్నతల్లిదండ్రులు, విద్యనేర్పిన గురువులకు, మన ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని అకాంక్షించారు. పేద విద్యార్థుల విద్యకు తనవంతుగా సాయం అందించాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నానని చెప్పారు. అందులో భాగంగానే ప్రతియేటా విద్యా సామగ్రీ, పదో తరగతి విద్యార్థులకు పరీక్షా సామగ్రీ పంపిణీ చేస్తున్నానని తెలిపారు. విద్యలో ప్రతిభ చూపి మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రోత్సహాక బహుమతులను కూడా అందించిన విషయాన్ని గుర్తుచేశారు. అనంతరం కోటేశ్వరబాబు చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి పురుషోత్తం ,షేక్ మస్తాన్, ప్రధానోపాధ్యాయులు రమణ దాసు, ఉపాధ్యాయులు, ఉదయ్ కుమార్ చిరంజీవులు ప్రేమ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీల భూములకు పట్టాలు మంజూరు చేయాలి

**- ప్రభుత్వం స్పందించకుంటే పోరాటాలకు సిద్ధం**
**-సీపిఐ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాయపనేని హరికృష్ణ**

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్ :** మండలంలోని ఎల్లంపల్లి ఎస్టీ కాలనీ వాసులు గత 23 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న భూములకు ప్రభుత్వం వెంటనే పట్టాలు మంజూరు చేయాలని సిపిఐ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాయపనేని హరికృష్ణ అన్నారు. మండలంలోని ఎల్లంపల్లి ఎస్టి కాలనీవాసులు సాగు చేస్తున్న భూములను సోమవారం సిపిఐ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ 23 ఏళ్ల కిందట కమ్యూనిస్టు పార్టీ నాయకులు భూ పోరాటాలు చేసి ప్రభుత్వ భూములను ఎస్టీలకు పంపిణీ చేసినట్లు తెలిపారు. అప్పటి నుంచి ఎస్టీలు ఆ భూములను సాగు చేసుకుని జీవిస్తున్నా ఇప్పటివరకు ఆ భూములకు పట్టాలు మంజూరు కాకపోవడం దారుణమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణం స్పందించి ఎస్టీల సాగు భూములకు పట్టాల మంజూరు చేయాలని లేనిపక్షంలో పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. యానాదులు సాగు చేస్తున్న భూములకు వెంటనే పట్టాలు ఇవ్వాలని, అదేవిధంగా ఇల్లు లేని పేదలకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలన్నారు.తారు రోడ్డు నిర్మాణంలో భూమి కోల్పోయిన వారికి ప్రత్యామ్నాయంగా భూమి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా యానాదుల భూములు కబ్జాకు గురయ్యే పరిస్థితి ఏర్పడుతోందని తెలిపారు. దశాబ్దాలుగా ఎస్టీలు సాగు చేసుకుంటున్న భూములకు ప్రస్తుతం తమ పేర్లతో పట్టాలు ఉన్నాయంటూ ఎస్టీలను బెదిరిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రెవెన్యూ అధికారులు తక్షణం స్పందించి గిరిజనులకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మరియు రైతుకూలి సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు పాటూరు వెంకటరత్నం, అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా అధ్యక్షులు రామిశెట్టి వెంకయ్య, పి ఓ డబ్ల్యు జిల్లా కన్వీనర్ ఎం అరుణ, ఐఎఫ్ టియు డివిజన్ నాయకులు జాకీర్ తదితరులు పాల్గొన్నారు.



# ఎపీపీఎస్సీ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

## తిరుపతి జిల్లాలో 6 పరీక్ష కేంద్రాలలో హాజరుకానున్న 6412 అభ్యర్థులు.. జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు



**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** ఈనెల 15 నుండి 23 వ తేదీ వరకు (19వ తేదీ మినాహా) జిల్లాలో జరగనున్న వివిధ లెక్చరర్ పోస్టుల సంబంధించిన పరీక్షలు, జూలై 2025 పరీక్షలకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయడం జరిగిందని జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు సంబంధిత అధికారులతో రేపు జరగనున్న పరీక్షల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ ఈ నెల 15 వ తేదీ నుండి 23 వ తేదీ వరకు (19వ తేదీ మినాహా) ద్వారా నిర్వహించనున్న వివిధ లెక్చరర్ పోస్టుల సంబంధించిన పరీక్షలు ఉ. 9.30 నుండి మ 12.00 మరియు మ.2.30 నుండి మ.5.00 (2 ం) వరకు 6 సెంటర్ల నందు పరీక్షలు జరగనున్న నేపథ్యంలో ఏర్పాట్లు పూర్తి అయ్యాయని పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. తిరుపతి జిల్లాలో ఈ పరీక్షలకు మొత్తం 6 సెంటర్ల ను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ పరీక్షల కొరకు 6412 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని తెలిపారు. ఈ పరీక్షల కొరకు ఆరుగురు డిప్యూటీ తహశీల్దార్లను లైజన్ అధికారులు గా నియమింపడం జరిగందని తెలిపారు.పరీక్షా కేంద్రాలలోకి మొబైల్ ఫోన్, ఎలక్ట్రానిక్ పరికరాలు, ఎలక్ట్రానిక్ వాచ్‌లు, వైర్లెస్ హెడ్‌సెట్స్, తదితర ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతి ఉండదని , పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాటు, ఆర్టీసి బస్సు సౌకర్యం, మెడికల్ క్యాంపులు, విద్యుత్ అంతరాయం లేకుండా సంబందిత శాఖల అధికారులు చూడాలని, త్రాగు నీరు, టాయిలెట్స్ సక్రమంగా ఉండాలని, అభ్యర్థుల సౌకర్యార్థం సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా ఆర్ టి సి వారు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. - వివిధ లెక్చరర్ పోస్టుల సంబంధించిన పరీక్షలు, జూలై 2025 పరీక్షా కేంద్రముల వివరాలు: 2334- సిద్ధార్థ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ, సిద్ధార్థ్ నగర్, నారాయణవనం రోడ్, పుత్తూరు, తిరుపతి, 517583. 1244- చదలవాడ రమణమ్మ ఇంజినీరింగ్ కళాశాల, చదలవాడ నగర్, రేణిగుంట రోడ్, తిరుపతి- 517506. 9105- డిజిటల్ జోన్, జూ పార్క్ రోడ్, చెర్లోపల్లి గ్రామం, తిరుపతి 517503. 1854- నారాయణ ఇంజనీరింగ్ కళాశాల, గూడూరు, ధూర్జటి నగర్, గూడూరు, తిరుపతి 524101. 1560- ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ టెక్నాలజీ, విద్యానగర్, కోట మండలం, తిరుపతి 524413. 33932- సైన్స్ ఆర్ట్స్ కళాశాల, విద్యానగర్, కోట మండలం, తిరుపతి 524413 ఈ సమావేశంలో ఎ. ఎం. మాధవి లత, సెక్షన్ ఆఫీసర్, వి. దుర్గా భవాని, అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## అక్రమ మట్టి తవ్వకాలపై సిట్ ఏర్పాటు చేసి విచారణ చేపట్టాలి

- సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామానాయుడు

చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్ నాగరాజు విజ్ఞప్తి



**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** పాలసముద్రం మండలంలో గత కొద్ది రోజులుగా అక్రమంగా కొండలు తవ్వి ఎర్రమట్టిని పక్క రాష్ట్రం తమిళనాడుకు తరలిపోతున్న సంబంధిత అధికారులు పట్టించుకోక పోవడాన్ని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.రామానాయుడు,సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్.నాగరాజు ఒక సంయుక్త ప్రకటనలో తీవ్రంగా విమర్శించారు పాలసముద్రం మండలంలోని సాయినగర్,ఎస్ ఆర్ ఆర్ కండ్రిగ,వనదుర్గాపురం తదితర గ్రామ పరిసరాల్లో కొండల్లో భారీ హిటాచీ యంత్రాలు ఉపయోగించి వందలాది టిప్పర్లు ద్వారా ఎర్రమట్టిని తరలిస్తున్న వారి చర్యలు చూసుకోవాలని జాయింట్ కలెక్టర్ కి ఫిర్యాదు చేశారు.

## ఎమ్మెల్యే పై తప్పుడు ప్రచారాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోండి

- శ్రీకాళహస్తి తెలుగుదేశం నేతలు



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఆదివారం నుండి వివిధ సామాజిక మాధ్యమాలు ద్వారా శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డిపై కొంతమంది వైయస్సార్ పార్టీ నాయకులు కావాలని తప్పుడు ప్రచారాలు సోషల్ మీడియా. వాట్సప్ గ్రూపులులో షేర్ చేస్తున్నారు. వారిపై చర్యలు తీసుకోవాలని శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ నాయకులు సోమవారం శ్రీకాళహస్తి డిఎస్పి కే నరసింహమూర్తిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయ విచారణ పరిధిలో ఉన్న అంశాన్ని రాజకీయం చేస్తూ రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. శ్రీకాళహస్తి డిఎస్పీని కలిసి వారిపై చర్యలు తీసుకోవాలని శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ కౌన్సిలర్ నాగమల్లి దుర్గాప్రసాద్, బాలాజీ రెడ్డి, ఖాదర్, వినయ్ కుమార్, సాయి, చందు, బాలాజీ, గిరి తదితరులు తెలిపారు.



## సుపరిపాలన అంటే ఎంటో తొలి ఏడాదిలో చూపించాం

- ప్రజల నుంచి పథకాలపై మంచి స్పందన
- టిటిడి బోర్డు మెంబర్ వైద్యం శాంతారాం

**కుప్పం,మేజర్ న్యూస్:** సుపరిపాలన అంటే ఏంటో తొలి ఏడాదిలోనే చూపించామని తెలుగుదేశం పార్టీ నాయకులు,టిటిడి బోర్డు మెంబర్ వైద్యం శాంతారాం అన్నారు.కుప్పం మున్సిపల్ 18, 20వార్డులలో ప్రజల వద్దకే సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.కూటమి ప్రభుత్వం సంవత్సర కాలం అధికారం వచ్చిన తర్వాత జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల ఇంటి వద్దకే వెళ్లి తెలుగుదేశం నాయకులు వివరించారు.తొలి ఏడాదిలోనే ఇచ్చిన హామీల్లో 90శాతంకి పైగా నెరవేర్చామని.. త్వరలో ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, అన్నదాత సుఖీభవ పథకాలు అమలు చేస్తారన్నారు. రాష్ట్రంలో వైసీపీ చేసిన వినాశనం నుంచి రాష్ట్రం ఇప్పుడిప్పుడే కోలుకుంటోందని.. ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు తీసుకెళ్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు వైద్యం శాంతారామ్ గారు, క్లస్టర్ ఇంచార్జి సోమశేఖర్, కో క్లస్టర్ శ్యామ్, విస్తరణ కమిటీ సభ్యులు ఎం. మంజునాథ్, యూనిట్ కో ఇంచార్జ నాను ,బూత్ కన్వీనర్ ఖాసిం, కెఎస్ఎస్ నెంబర్లు పాల్గొన్నారు.

## నగర పాలక కార్యాలయంలో వినతుల స్వీకరణ

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** నగర పాలక కార్యాలయంలో సోమ వారం "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని నిర్వహించారు. కమిషనర్ పి నరసింహ ప్రసాద్ ఆదేశాల మేరకు ఎంఈ వెంకటరామి రెడ్డి ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులపై అక్కడికక్కడే సంబంధిత అధికారులతో చర్చించారు. క్షేత్రస్థాయి విచారణ చేసి సత్వరం పరిష్కరించాల్సిందిగా ఆదేశించారు. పీజీ ఆర్ఎస్ లో అందే ప్రతి ఫిర్యాదుపై క్షేత్రస్థాయి విచారణ చేసి నివేదిక సమర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ నాగేంద్ర అధికారులు పాల్గొన్నారు.



## మహిళలకు బ్యూటిషన్ కోర్సు ప్రారంభం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** రాస్ జన శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో సోమవారం శివజ్యోతి నగర్ లో మహిళలకు మూడు నెలలు బ్యూటిషన్ కోర్సు ను జన శిక్షణ డైరెక్టర్ డాక్టర్ ఎం మోహన్, రాస్ ఫీల్డ్ అధికారి బాలాజీ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. డాక్టర్ మోహన్ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగాలంటే చేతివృతులు నేర్చుకోని తద్వారా వారితో వారి కుటుంబాలు ఆర్థికంగా ఎదగాలన్నారు. బాలాజీ మాట్లాడుతూ రాస్ పొదుపు సంఘాల మహిళలలు చేతి వృత్తులు నేర్చుకున్న వారికి లోన్స్ ఇప్పిస్తామని తెలియజేశారు. అనంతరం బ్యూటిషన్ కోర్సు నేర్చుకున్న మహిళలకు ముడి సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి సుధాకర్ రెడ్డి, గీత, రాజేశ్వరి, 50 మంది మహిళలు పాల్గొన్నారు.




# సుపరిపాలనను వివరిస్తూ సమస్యలు అడిగి తెలుసుకుంటూ..

## - చిత్తూరులో ఇంటింటికి ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్



**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం ఏడాదిలో అందించిన సుపరిపాలనను వివరిస్తూ ప్రజల సమస్యలు అడుగు తెలుసుకుంటూ ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ముందుకు సాగుతున్నారు. "సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికి మీ ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా సోమవారం చిత్తూరు నగరపాలక పరిధిలో 20,23,25 వార్డుల పరిధిలో స్థానిక తెదేపా నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లారు. ఇరువారంలో ఇంటింటికి వెళ్లిన ఎమ్మెల్యేకు స్థానికులు మంగళహారతులు, స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి పనులు, అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. చిత్తూరు నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పై కరపత్రాలను పంపిణీ చేశారు. సందర్భంగా ప్రతి ఒక్కరితో మాట్లాడుతూ.. సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సందర్భంగా ఇరువారంలో సర్వీస్ రోడ్డు పనులకు భూమి పూజ చేశారు. స్థానికంగా ఉన్న శ్రీ కామాక్షమ్మాల్ సమేత నాగేశ్వర స్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, తెదేపా నాయకులు కాజూరు బాలాజీ, స్థానిక కార్పొరేటర్ అశోక్, ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కురుపాండవ విద్యాభ్యాసం

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని సి.రామాపురం గ్రామంలో జరుగుతున్న మహాభారత ఉత్సవంలో భాగంగా సోమవారం కురుపాండవ జననం హరికథను భాగవతరాణి అనసూయ ప్రేక్షకులను అలరించింది. కురుపాండవులు ద్రోణాచారుని దగ్గర విద్యాభ్యాసం కోసం చేరి విలువిద్య నభ్యసి స్తుంటారు. ఈ నేపథ్యంలో బంతి లోతైన బావిలో పడడం దానిని అర్జునుడు తన విలువిద్య నైపుణ్యంతో చాకచక్యంగా వెలికి తీయడంతో ద్రోణాచారుడికి అర్జునుడు ప్రియశిష్యుడుగా కావడంవంటి ఘట్టాలను కన్నులకు కట్టినట్లుగా వర్ణించింది. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## గుండ్రాజకుప్పం దళితవాడ ప్రజలను ఆదుకోవడంలో అధికారులు నిర్లక్ష్యం ఎందుకు

**నగరి, మేజర్‌న్యూస్:** క్వారీ యజమానులతో లాలూచీపడిన మైనింగ్ అధికారులు గ్రామానికి నష్టం జరుగుతాదని తెలిసిన ఆదుకోవడానికి ముందుకు రాని అధికారులు సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామానాయుడు నగరి మండలంలో గుంద్రాజ కుప్పం దళితవాడలో ఆనుకొని ఉన్న కొండను క్వారీ యజమానులకు అనుమతి ఇవ్వడాన్ని మొదటి నుంచి వ్యతిరేక్రిస్తు వస్తున్న ప్రజల యొక్క బాధను వారి సమస్యలను పట్టించుకోని అధికారులు, అనేక సందర్భాల్లో అధికారులకు దృష్టికి తీసుకువచ్చిన కనీసం గ్రామ సభ నిర్వహించలేని నిస్సాయ స్థితిలో ఈరోజు అధికార యంత్రాంగం ఉండడం దౌర్భాగ్యం సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ రామానాయుడు ఆవేదన నగరి మండలంలో అక్రమంగా నిర్వహిస్తున్న క్వారీలు రద్దు చేయాలని కోరుతూ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో సిపిఐ పార్టీ నగరి నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య అధ్యక్షతన ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ రామనాయుడు సిపిఐ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అక్రమంగా క్వారీలకు అనుమతి ఇచ్చారని ప్రకృతి వనరులను ధ్వంసం చేస్తూ మట్టి జల్లి పక్క రాష్ట్రాల్లో తరలించడం జరుగుతున్నది. గతంలో ప్రతిపక్షంలో ఉన్న తెలుగుదేశం పార్టీ అప్పుడు క్వారీలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తామని చెప్పి అధికారం వచ్చిన తర్వాత అదే క్వారీలను కొనసాగిస్తూ గత ప్రభుత్వం చేసిన తప్పులని ఈ ప్రభుత్వం కొనసాగిస్తున్నది. ఇప్పటికైనా క్వారీలకు అనుమతి ఇచ్చే సందర్భంగా సంబంధించిన గ్రామాల్లో గ్రామసభ నిర్వహించి ప్రజల అభిప్రాయాలను సేకరించి అందుకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకోవాల్సిన అధికార యంత్రాంగం మామూలు మత్తులో ప్రజల అభిప్రాయాలు పట్టించుకోకుండా కొంతమంది అధికారులు గ్రామసభ జరిపినట్టు చూపిస్తూ తప్పుడు ఎన్వోసీలు ఇచ్చి గ్రామానికి చుట్టూ ఉన్న కొండలను గుట్టలను పూర్తిగా మాయం చేస్తున్నారు. ఆ కొండపైన ఆధారపడి సుమారు 500 కుటుంబాలకు మేకలు బర్రెలు ఆవులు గొర్రెల మేపుకొని దానితోపాటు గ్రామీణ ఉపాధి పథకం కింద కొండలో పనిచేసుకుంటూ జీవనం గడుపుతుండే వారు. ఆ కొండ చుట్టూ మూడు చెరువులు వర్షం వస్తే కొండ ద్వారా వచ్చే నీటితో చెరువుల నుండి వందలాది ఎకరాల వ్యవసాయ బొమ్మలు భూములు పంటలు వేసుకొని వ్యవసాయ పని చేసేవారం. కానీ ఇప్పుడు నా పరిస్థితి అక్కడ లేదు తాగునీటి కూడా ఇబ్బంది పడి పరిస్థితులు ఏరోజు కాకుండా ఇబ్బంది పడుతున్నారు. కావున ఇప్పటికైనా అధికారులు మైనింగ్ క్వారీకి ఎంత ఇచ్చినారు పూర్తిగా సర్వే చేసి గ్రామానికి నష్టం వచ్చే కోరియలను రద్దు చేయాలని సిపిఐ పార్టీగా డిమాండ్ చేస్తున్నాము. అనంతరం జిల్లా కలెక్టర్ గారికి వినతిపత్రం కూడా జరిగింది కలెక్టర్ గారు సానుకూలంగా స్పందిస్తూ సంబంధించిన మైనింగ్ డిడిని పిలిచి సమస్యను పరిష్కరించి గ్రామస్తులకు న్యాయం చేయాలని చెప్పడం జరిగింది కూడా వెంటనే వచ్చి పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ రామనాయుడు సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి నాగరాజు సిపిఐ పార్టీ నగరి నియోజకవర్గ కార్యదర్శి జిల్లా పార్టీ నాయకులు సుబ్రహ్మణ్యం విజయ్ గౌరి జమలాబి, రమాదేవి నగరి సిపిఐ పార్టీ నాయకులు ముత్తు వేణుగోపాల్ నేతాజీ గ్రామ కమిటీ నాయకులు చెప్పు పేరు సుందరాజు శేఖర్ బాబు భాష, ఎసమ్మ, సౌరమ్మ నిషా,ఆర్తి, గ్రామస్తులు పాల్గొన్నారు.



## డీఎస్పీకి వినతి పత్రం సమస్యలు పరిష్కరించండి

**పలమనేరు మేజర్‌న్యూస్:** రోడ్డు ప్రక్కన ఆక్రమణలు తొలగించాలని డీఎస్పీ డేగల ప్రభాకర్‌కు,మున్సిపల్ కమిషనర్ రమణా రెడ్డికి పిపిఎస్ అధ్యక్ష కార్యదర్శులతో పాటు సభ్యులు వినతి పత్రాన్ని అందించారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం రోడ్డును విస్తరించినప్పటికీ ప్రస్తుతం చాలామంది వ్యాపారస్తులు రోడ్డు ఇరువైపులా అక్రమంగా బంకులు ఏర్పాటు చేసుకొని వ్యాపారం నిర్వహిస్తూ శాశ్వత బండ్లు ఏర్పాటు చేసుకొని వ్యాపారం నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా అంబేద్కర్ సర్కుల్, గుండు బావి సర్కుల్, గంగమ్మ గుడి వీధి, స్టేట్ బ్యాంక్ వద్ద, శివాలయం వద్ద, బజార్ వీధి, రంగాపురం, రంగబాబు సర్కిల్, తదితర ప్రాంతాలలో మున్సిపల్ అధికారులు ముట్టి ముట్టనట్లుగా చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. గుడియాత్తం రోడ్డు ఎంపీటీ రోడ్డుపై మురుగనీరు కాలువ పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. ఇలా పట్టణంలో సమస్యలు ఉన్నాయని వాటిని సంబంధిత శాఖ అధికారులైన పోలీసులు, మున్సిపల్ అధికారులు పరిష్కరించాలని ఇద్దరు అధికారులకు వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సుబ్రహ్మణ్యం పెళ్లయి, నరసింహులు, నారాయణ, రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు.



## సంక్షేమ పథకాలకు అంబాసిడర్ జగన్మోహన్ రెడ్డి

**గుడిపాల, మేజర్‌న్యూస్:** సంక్షేమ పథకాల అమలు చేయడంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తప్ప దేశంలో ఇంకెవరు అమలు చేయలేరని మాజీ ఎంపీ రెడ్డప్ప, వైఎస్ఆర్సీపీ చిత్తూరు నియోజకవర్గ ఇన్చార్జ్ విజయానంద రెడ్డి అన్నారు. సోమవారం గుడిపాల మండలంలోని వసంతపురం గ్రామంలో చంద్రబాబు మేనిఫెస్టోను అడ్డం పెట్టుకొని ప్రజలను మోసం చేస్తూ,ర్తుకు తెస్తూ కార్యక్రమం వైఎస్ఆర్సీపీ మండల అధ్యక్షులు ప్రకాష్, స్థానిక సర్పంచ్ రజనీకాంత్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎంపీ రెడ్డప్ప, చిత్తూరు నియోజకవర్గ ఇన్చార్జ్ విజయానంద రెడ్డి మాట్లాడుతూ కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా హామీల అమలుకు అడుగులు పడటం లేదన్నారు. ఏదేదో చేస్తామని చెప్పి తీరా అధికారంలోకి వచ్చాక వాటివైపు కన్నెత్తి చూడటం లేదని విమర్శించారు.తాత్కాలిక ఉపశమనం కోసం అరకొరగా ఒకటి, రెండు హామీల అమలుకు శ్రీకారం చుట్టినా అవికూడా పూర్తి స్థాయిలో అమలు జరగడం లేదన్నారు. అనేక ఆంక్షలకు తెరతీసి అర్హులైన అనేక మంది లబ్దిదారులను దగా చేస్తున్నారని సూపర్ సిక్సేనే అమలు చేయాల్సిన హామీలు ఉండగా, బహిరంగస భల్లో, మేనిఫెస్టోలో చెప్పిన అనేక హామీలకు ఇంకా దిక్కు లేదన్నారు. అక్రమ కేసులకు వైఎస్ఆర్సిపి కార్యకర్తలు నాయకులు ఎవరు కూడా భయపడొద్దని భరోసా ఇచ్చారు.చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకు తెస్తూ కార్యక్రమాన్ని గ్రామస్థాయిలో ప్రతి ఒక్కరికి తెలిసే విధంగా చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేసేందుకు ఇప్పటినుండి ప్రతి ఒక్కరూ సమన్వయంతో కృషి చేయాలన్నారు. అనంతరం చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకు తెస్తూ కార్యక్రమం క్యూఆర్ కోడ్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు మధుసూదన్, మధు రెడ్డి, కలై అరసి, సుధాకర్ నాయుడు, యోవాన్, జయకొడి,దీన దయాలన్, మోహన్ సామూవేల్ లతోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు.




## ఆర్‌పి లతపై విచారణ చేసి డబ్బులు రికవరీ చేయాలి

### లతకు సహకరించిన అవినీతి బ్యాంక్ సిబ్బంది, మెప్మా అధికారులపై చర్యలు తీసుకోవాలి - సిపిఐ, వైసీపీ డిమాండ్

**తిరుపతి రెవిన్యూ, మేజర్‌న్యూస్:** డ్వాక్రా సంఘాల పర్యవేక్షకురాలుగా ఉన్న ఆర్పి (రిసోర్స్ పర్సన్) లతపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టాలి. డబ్బులు రికవరీ చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య వైఎస్ఆర్సిపి నియోజకవర్గం సమన్వయకర్త భూమన అభినయ రెడ్డి డిమాండ్ చేశారు . సోమవారం బైరాగి పట్టెడలో ఉన్న డ్వాక్రా సంఘాలకు రుణాలు మంజూరు చేసే ఇండియన్ బ్యాంక్ ఎదుట డ్వాక్రాసంఘాల సభ్యులతో సిపిఐ వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నానుద్దేశించి మాట్లాడుతూ గత సంవత్సర కాలంగా ఆర్పి లత పేదల కష్టార్జితంతో పొదుపు చేసుకుంటూ బ్యాంకు ద్వారా రుణాలు పొందుతున్న, పేద మహిళల డబ్బులు బ్యాంకులో జమ చేయకుండా తినేస్తూ మోసం చేస్తున్న బ్యాంకు అధికారులు సూసి చూడనట్టు వ్యవహరించారు. దాని వల్ల మెప్మా అధికారుల పర్యవేక్షణ పూర్తిగా లోపించడం వల్ల ఆర్పి లత కోటి రూపాయలకు పైగా పేద మహిళల డబ్బు తినేసిందని తెలియజేశారు. లతకు సహకరించిన బ్యాంకు అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. తక్షణమే 34 సంఘాలకు చెందిన డబ్బులను తిరిగి బ్యాంకుకు రికవరీ చేయకపోతే ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. అనంతరం బ్యాంక్ మేనేజర్ ఫిర్యాదు చేయడంతో డీఎస్పీ ప్రసాద్ ఆధ్వర్యంలో బ్యాంక్ అధికారులు మెప్మా అధికారులు సిపిఐ నాయకులు వైసిపి నాయకులతో చర్చించి పేద మహిళలకు న్యాయం జరిగేలాగా చూడాలని బ్యాంకు అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి విశ్వనాథ్, జిల్లా కార్యవర్గ సభ్యులు రాధాకృష్ణ, ఉదయ్‌కుమార్, ప్రజాసంఘాల నాయకులు సిహెచ్ శివకుమార్ ప్రవీణ్ కుమార్, హరి కృష్ణ, అల్లాబక్షు, నాగరాజు, బాబు, చంద్రారెడ్డి, జనార్ధన్, దండు బాబు, రత్నమ్మ, విజయ, ప్రమీల, నా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు మల్లం రవి చంద్ర రెడ్డి , సురేష్ వెంకటేష్, ఇమ్రాన్ పాల్గొన్నారు.



## కార్యకర్తలకు పెద్దపీట వేస్తాం: పెద్దిరెడ్డి

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** గ్రామాల్లో వైఎస్ఆర్సీపీని బలోపేతం చేసిన కార్యకర్తలకు రాబోవు రోజులలో పెద్దపీట వేస్తామని మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. ఆయన సోమవారం రొంపిచెర్ల మండలం, పెద్దగొట్టిగల్లు సమీపంలోని వీఎంఆర్ కళ్యాణ మండపంలో జరిగిన బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చి ఇప్పుడు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా విస్మరిస్తున్నారని ఆరోపించారు. కనీవిని ఎరుగని రీతిలో ఏడాదికే తెలుగుదేశం పార్టీ మీద వ్యతిరేకత వచ్చిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన సంవత్సరం దాటిన ప్రజలు చేసేది ఏమీ లేదన్నారు. రైతు కుటుంబం నుంచి వచ్చిన చంద్రబాబు రైతుల సమస్యలు కనబడడం లేదన్నారు. ఎప్పుడు అధికారం ఉన్న రైతులను విస్మరించడం చంద్రబాబు నైజం అన్నారు. రాష్ట్రంలో 40శాతం ఓట్లు సాధించి 11స్థానాలు గెలిచాం. మనం ఎలా ఓడిపోయామని కారణాలు అవసరం లేదన్నారు. ఈవీఎంల, కూటమి ప్రభుత్వం మోసపూరిత హామీల, మూడు పార్టీలు కలసి పోటీ చేయడం వలన ఓడిపోయామా కారణాలు అవసరం లేదన్నారు. 40 శాతం వున్న ఓట్లను 60 శాతంకు పెంచుకోవాలని అన్నారు. తల్లికి వందనం పథకంలో విద్యార్థులకు రూ.13.200 కోట్లు నిధులు ఖర్చు చేయాల్సి ఉండగా, కేవలం రూ 3,000 కోట్లు మాత్రమే ఖర్చు చేసి విద్యార్థులకు మోసం చేశారని ఆరోపించారు. ఉచిత బస్సు వలన మహిళలకు ఎలాంటి ఉపయోగం ఉండబోదని అన్నారు. గ్రామస్థాయిలో కష్టపడి పనిచేసే కార్యకర్తలకు రాబోవు రోజుల్లో ప్రత్యేక గుర్తింపు ఉంటుందన్నారు. టీడీపీ నాయకులు వైసీపీ కార్యకర్తలుపై చేస్తున్న దాడులకు ప్రతిదాడులు తప్పవన్నారు. కార్యకర్తలకు అండగా ఉంటామన్నారు. వారణాసివారిపల్లి చెందిన టీడీపీ నాయకులు నాగరాజ, ఎం.మహేష్ వైఎస్ఆర్సీపీలోకి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి సమక్షంలో చేరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శులు నూతన కాలువ అనీషా రెడ్డి, పెద్దిరెడ్డి, సలీం భాష, మాజీ డీసీహెచ్ఎంఎస్ చైర్మన్ సామకోటి సహదేవ రెడ్డి, మాజీ టీటీడీ బోర్డు మెంబర్ పోకల అశోక్ కుమార్, ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి, జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి, వైస్ ఎంపీపీ విజయశేఖర్, వైఎస్ఆర్సీపీ నాయకులు చెంచురెడ్డి, కరీముల్లా, కోటా వెంకట రమణ, ప్రేమానందం, సదాశివ రెడ్డి, యుగంధర్ రెడ్డి, ఎల్.మహ బూబ్ బాషా, అల్లాబక్షు, చంద్రమోహన్ రెడ్డి, మంజూర్, గురు, బావాజీ, ప్రేమానందం, రవీంద్రనాథ్ రెడ్డి, వెంకటరత్నం, సురేంద్ర నాయుడు, హరికృష్ణరెడ్డి, కమలాకర్‌రెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.



**ఆడపడుచులను మోసం చేసిన ఘనత చంద్రబాబుదే : అనీషారెడ్డి**

ఆడపడుచులను మోసం చేసిన ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని రాష్ట్ర కార్యదర్శి అనీషా రెడ్డి తెలిపారు. మహిళలకు 18000, 1500 ఇస్తామని హామీలు విస్మరిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మోసపూరిత హామీల వల్ల ప్రజలు చాలా నష్టపోయారని అన్నారు.

# ప్రజా సంక్షేమమే సీఎం చంద్రబాబు లక్ష్యం.. ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ



**సూళ్లూరుపేట, రూరల్ మేజర్ న్యూస్** గత వైసీపీ పరిపాలన అరాచక పరిపాలనని, రాష్ట్రాన్ని అప్పులు పాలు చేసిందని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని గత పాలకులు బటన్ నొక్కుడు మోసాలతో అందరిని మోసం చేస్తే.విధ్వంసం, అప్పులతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తేఆ విధ్వంసం నుండి కోలుకోవడానికి సంవత్సర కాలం పట్టిందని.విధ్వంస విధానాలను గాడిలో పెడుతూనే ప్రజలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ పేర్కొన్నారు. సోమవారం సూళ్లూరుపేట మండల కేంద్రం లోని కోటపోలూరు, సామంత మల్లాం, ఆభాక, పంచాయితీలలో

కూటమి ఏడాది పాలన సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఆధ్వర్యంలో సుపరిపాలన తొలి కడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ,ఆమె భర్త పార్ధసారది లు పాల్గొన్నారు.సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా సూళ్లూరుపేట లో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం పాలన విజయాలను ప్రజలకు వివరించారు. అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగాగడపగడపకు తిరుగుతూ చేసిన అభివృద్ధిని, చేయబోయే అభివృద్ధిని గురించి ప్రజలకు వివరించారు. అంతే కాకుండ ప్రభుత్వ పాఠశాలలు అంగన్ వాడి కేంద్రాలకు వెల్లి పర్యేక్షించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇప్పటికే ఉచితంగా సిలిండర్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఇంట్లో ఎంతమందైతే పిల్లలు ఉంటారో వారందరికీ తల్లికి వందనం పథకంలో భాగంగా నగదును జమ చేయడం జరిగిందన్నారు. గత పాలకులు ఆర్థిక విధ్వంసం సృష్టించిన... ఇచ్చిన హామీలు అమలు చేయడంలో ఎక్కడా కూడా రాజీ లేకుండా ప్రభుత్వం ముందుకి వెళ్తుందని వారు కొని ఆడారు. మండలంలో ఉన్న బూత్ కమిటీలు, కుటుంబ సాధికార నెంబర్లు, పంచాయితీ, మండల ప్రెసిడెంట్లు అందరి సమన్వయంతో గ్రామాలలోని ప్రతి గడపగడపకు తిరుగుతూ ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేవా అని తెలుసుకుంటూ, ఏదైనా లోపం వల్ల పడని



ఎడల వాటిని పరిష్కరించుకుంటూ ముందుకు పోవడం జరుగుతుందన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో 840 మందికి నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగం కల్పించడం జరిగిందన్నారు, ఇంకా మిగిలిన వారికి రిజిస్టర్ చేసుకొని వారికి తగిన నైపుణ్యం ఇచ్చి ఉద్యోగ కల్పనకు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కొక్కు శంకరయ్య, సుబ్రమణ్యం,సుమాకర్ రెడ్డి, పాకం వెంకట సుబ్బయ్య, జనార్దన్, 'కార్యకర్తలు అభిమానులు మహిళలు, పాల్గొన్నారు.

### చంద్రగిరి నియోజకవర్గం వైఎస్ఆర్‌సీపీలో

# జిల్లా పదవులు కేటాయింపు..!

**చంద్రగిరి ,మేజర్ న్యూస్:** చంద్రగిరి నియోజక వర్గంలోని చంద్రగిరి మండలం పరిధిలో వైఎస్ఆర్ సిపి లోఉన్న నాయకులకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అనుబంద విభాగాల్లో కీలక పదవులను అప్పగించారు. ఈ మేరకు పార్టీ కేంద్రాలయం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, చంద్రగిరి నియోజకవర్గం వైఎస్ఆర్‌సీపీ ఇన్‌చార్జి చెవిరెడ్డి మోహిత్ రెడ్డిల సిఫార్సు మేరకు ఈ పదవులను కేటాయించారు. జిల్లా పార్టీకి అనుబం ధమైన విభాగాల్లో పదవులను కేటాయించడం, పదవులు పొందిన వారంతా పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా పార్టీ అనుబంద విభాగాల్లో పదవులు పొందిన వారి వివరాలు... మహిళా విభాగం ఉపాధ్యక్షు రాలుగా వరలక్ష్మి, ఆర్.టి.ఐ విభాగం ప్రధాన కార్యదర్శిగా బండారు సుధాకర్, రైతువిభాగం ప్రధాన కార్యదర్శిగా కె.వేణుగోపాల్ రెడ్డి,కార్యవర్గ సభ్యులుగా సిహెచ్ రెడ్డప్ప, వాలంటరీ విభాగం ప్రధానకార్యదర్శిగా బొసు చంద్రారెడ్డి, కార్యవర్గ సభ్యులుగా శ్రీనివాసులు రెడ్డి, యువజనవిభాగం ప్రధాన కార్యదర్శిగా కే. మనోహర్ రెడ్డి,కార్యవర్గ సభ్యులు గా ఎం.నవీన్,వైయస్ఆర్ టి యు సి విభాగం ప్రధానకార్యదర్శిగా కె.కోటేశ్వర రెడ్డి, కార్యవర్గసభ్యులుగా ప్రభాకర్ రెడ్డి, టీచర్స్ విభాగం ప్రధాన కార్యదర్శిగా బి.నరసింహారెడ్డి, విద్యార్థివిభాగం కార్యదర్శిగా కె.పృథ్వీ రెడ్డి, లీగల్ సెల్ విభాగం కార్యవర్గ సభ్యులుగా నీలిమ రెడ్డి,మేధావుల విభాగం కార్యవర్గ సభ్యులుగా శంకర్‌నాయుడు, ఐటి విభాగంకార్యవర్గ సభ్యులుగా కోలా అనిల్, గ్రీవెన్స్ విభాగం కార్యవర్గ సభ్యులుగా గిరిధర్ నాయుడు, సాంస్కృతికవిభాగం కార్యవర్గ సభ్యులుగా ఒంటి బలరామిరెడ్డి, పంచాయతీరాజ్ విభాగంకార్యవం ్గసభ్యులుగా ముని కృష్ణారెడ్డి,టి. భాస్కర్ రెడ్డి, ఎస్.సి. విభాగం కార్యవర్గ సభ్యులుగా ఏకాం బరం, పి.నాగరాజు, సోషల్ మీడియా విభా గం కార్యవర్గ సభ్యులుగా గిరిప్రసాద్. వాణిజ్య విభాగం కార్యవర్గ సభ్యులుగా కె.ఈశ్వర్ రెడ్డి, ఎ.డిల్లీశ్వర్.లను నియమించారు.



## గురుకుల బాలికలకు గొడుగులు పంపిణీ

**సూళ్లూరుపేట: మేజర్, న్యూస్..** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణ ప్రాంతంలో ఉన్న అంబేద్కర్ గురుకులంలో చదువు కొంటున్న 250 మంది బాలిక లకు సూళ్లూరుపేట పట్టణ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు ఆకు తోట రమేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయన అభిమానులు సోమవారం సూళ్లూరుపేట శాశన సభ్యులు ఎన్. విజయశ్రీ, చేతుల మీదుగా గొడుగులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాభావు వర్షా కాలాన్ని దృష్టి లో ఉంచుకుని ఆకు తోట రమేష్ అభిమానులు పిల్లలకు గొడుగులు పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. అదే విధంగా ఆయన జన్మ దినాన్ని మీ మధ్యలో కేక్ కట్ చేసి మీకు పంచడం ఆనందంగా ఉందని అన్నారు. మీరు ప్రతి ఒక్కరు బాగా చదివి ఉన్నత స్థాయిలో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు టి. సూరాకర్ రెడ్డి, ఎ.జి.కిషోర్, ఆలీభాయ్, శ్రీనివాసులు, రవి,వెంకట స్వామి, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌సిపురం లో తాసిల్దార్ మధుసూదన్ రావు

**రామచంద్రపురం మేజర్ న్యూస్** రామచంద్రాపురం మండలం తాసిల్దార్ గా మధుసూదన్ రావు సోమవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న తాసిల్దార్ వెంకటరమణ జూన్ 30న పదవి విరమణ చేయడంతో కలెక్టర్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న మధుసూదన్ రావు బదిలీపై ఆర్ సి పురం లో తాసిల్దారుగా బాధ్యతలు చేపట్టారు. ఈయన గతంలో ఇక్కడ



వచ్చేసి బదిలీపై వెళ్లారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కోరా హరి ప్రసాద్ నాయుడు, సురేంద్ర నాయుడు, మహేష్ నాయుడు, చంద్రారెడ్డిలు తాసిల్దార్ కు దుశ్యాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఐటీఐ అడ్మిషన్ పొడిగింపు

**శాంతిపురం మేజర్ న్యూస్** ప్రభుత్వం తాజా ఉత్తర్వుల ప్రకారం, ఐటీఐలు మరియు ప్రైవేట్ ఐటీఐల్లో ప్రవేశాలకు సంబంధించి రెండవ దశ అడ్మిషన్ల షెడ్యూల్ లో మార్పులు జరగడం జరిగింది. గతంలో ప్రకటించిన తేదీలు దరఖాస్తులకు చివరి తేదీ 15.07.2025 మరియు ఇంటర్వ్యూలు 21.07.2025 గా ఉండగా, ప్రస్తుతం దరఖాస్తుల నమోదు చివరి తేదీ,20.07.2025 రాత్రి 11:55 వరకు వెబ్ సైట్ ఐటిఐ. ఏపీ. జివోవి. ఇన్ నందు దరఖాస్తు ను నమోదు చేసుకోవచ్చును.సర్టిఫికేట్ వెరిఫికేషన్ 22.07.2025 మధ్యాహ్నం 1గంట వరకు పొడిగించారు.ప్రభుత్వ ఐటీఐల కౌన్సెలింగ్ తేదీలు 23.07.2025.విద్యార్థులు మరియు తల్లిదండ్రులు ఈ పొడిగింపు తేదీలను గమనించి వెంటనే వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేయగలరు అని ప్రభుత్వ ఐటీఐ శాంతిపురం ప్రిన్సిపాల్ తెలిపారు.

### వసూలు చేసిన చార్జీలు వినియోగదారులకు

## ట్రూ-డౌన్ పేరుతో చెల్లించాలి

**చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్.** 2024-25 ఆర్థిక సంవత్సరములో వినియోగదారులవద్ద నుండి వసూలు చేసిన సర్దుబాటు ఛార్జీలు రూ 2,787.19 కోట్లు వినియోగదారులకు ట్రూ-డౌన్ పేరుతో చెల్లించాలని సోమవారం ఆ సంఘం ప్రధాన కార్యదర్శి చైతన్య, ఉపాధ్యక్షులు శ్రీనివాసమూర్తి, సౌకత్, సహాయ కార్యదర్శి సురేంద్రనాథ్ లు కలసి జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చారు. సర్దుబాటు ఛార్జీలు ఫ్యూయల్ అండ్ పవర్ పర్చేజ్ కాస్ట్ అడ్జస్ట్మెంట్ ట్రూ-అప్ పేరుతో విద్యుత్ పంపిణి సంస్థలు ముందస్తుగా రూ 2787.19కోట్లు వసూలు చేశాయని ఈ డబ్బును వినియోగదారులకు చెల్లించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ కు నాయకులు విజ్ఞప్తి చేశారు. ముందస్తుగా వసూలు చేసిన చార్జిల్లో ట్రూ-డౌన్ పేరుతో రూ 449కోట్లు ను వినియోగదారులకు వెనక్కి ఇస్తామని విద్యుత్ పంపిణి సంస్థలు ప్రకటించి ప్రజల్లో భ్రమలు క్షమించు కల్పించడం సరికాదని వీరు తెలిపారు. ప్రతినెలా ఒక యూనిట్ కు 0-40 పైసలు చొప్పున వసూలు చేస్తున్న సర్దుబాటు చార్జిలను రద్దు చేయాలని, ఇళ్లకు, అపార్ట్ మెంట్లకు అదానికంపెనీ స్మార్ట్ మీటర్ లు బిగించవద్దని కలెక్టర్ కు నాయకులు విజ్ఞప్తి చేశారు.



## జూనియర్ లైన్ మ్యాన్‌లు నిరసన

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** ఏపీ ఎస్పీడీసీఎల్ కార్యాలయం వద్ద రాష్ట్ర సంఘ సభ్యులు ఆదేశాల మేరకు సోమవారం జూనియర్ లైన్ మ్యాన్ లు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూనియర్ లైన్ మ్యాన్ లను పాత సర్వీస్ రూల్స్ ప్రకారం అసిస్టెంట్ లైన్ మ్యాన్‌గా పదోన్నతి కల్పించాలని వారి డిమాండ్ చేశారు ఈ కార్యక్రమం లో రవి నాయక్ గోవర్ధన్ లవన్ కుమార్ మహేష్ రమేష్ పాల్గొన్నారు.

### శాకంబరీ దేవి అలంకారంలో

## చెంగాళమ్మ పరమేశ్వరి...

**సూళ్లూరుపేట: రూరల్, మేజర్, న్యూస్** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణప్రాంతం కాలంగి నది ఒడ్డున వెలసిన శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరి అమ్మవారు జులై 18 వ తేదీన శాకాంబరీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇవ్వబోతున్నట్లు ఆలయ ఈవో ప్రసన్నలక్ష్మి, సోమ వారం మీడియా సమావేశంలో తెలియపరిచారు. భక్తులు అమ్మవారి శాకంబరీ దేవి అలంకారం కు అవసరమైన 3 రకాల కూరగాయలు,2 రకాల పండ్లు16వ తేదీ సాయంకాలం దేవస్థానం నందు



అందజేయగలరని తెలిపారు. శ్రావణమాసం సందర్భంగా మొదటి శుక్రవారం నంబూరి మోహన్ రావు ఆధ్వర్యంలో ఆగస్టు1వ తేదీ పుష్పయాగం నిర్వహించబడుతుందని తెలిపారు అలాగే ఆగస్టు 22వ తేదీ సామూహిక వరలక్ష్మీ వ్రతం నిర్వహించబడునని భక్తులందరూ పాల్గొని అమ్మవారి కృపా కటాక్షములకు పాత్రులు కాగలరని తెలియజేశారు.



## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ప్రతి అర్జీని నిర్ణీత గడువు లోపల పరిష్కారం

– కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్

**కుప్పం, మేజర్‌న్యూస్:** ప్రజల సమస్యలను త్వరగా పరిష్కరించేందుకు కుప్పం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (కడ) ఆధ్వర్యంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించబడింది. ఈ సమావేశానికి కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్, ఐఏఎస్ నేతృత్వం వహించారు. వివిధ శాఖల మండల, డివిజనల్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పింఛన్లు, భూమి సమస్యలు, ఉద్యోగ సమస్యలు, ఆరోగ్య సమస్యలు తదితర ప్రజలనుండి అభ్యర్థనలు స్వీకరించబడ్డాయి. సమస్యలను వినతిపత్రాల రూపంలో తీసుకుని సంబంధిత శాఖలకు పంపించారు.అనంతరం అధికారులకు పలు సూచనలు జారీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పీజీఆర్ఎస్ కార్యక్రమం ద్వారా ప్రజల నుండి అనేక సమస్యలుస్వీకరించుచున్నామని సాధ్యమైన వాటిని వెంటనే పరిష్కరించాలని తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుండి స్వీకరించిన అర్జీలలో పెండింగ్లో ఉన్న ఆర్జీలను సకాలంలో పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు ప్రత్యేక దిష్టి సారించాలన్నారు. ప్రతి అర్జీని నిర్ణీత గడువు లోపల పరిష్కరించాల్సి ఉంటుందని కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీ వికాస్ మర్మత్, ఐఏఎస్ తెలిపారు.

## విద్యార్థులకు తప్పని సర్వర్ తిప్పతలు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** ఏపీఈఏమ్ సెట్–2025కు సంబంధించి ఇంజనీరింగ్ వెన్ఆప్షన్ల ప్రక్రియ ఆదివారం నుంచి మొదలై ఈనెల 18వ తేదీ వరకు కొనసాగనుంది. దీంతో విద్యార్థులు వెన్ఆప్షన్ల ఎంపిక ప్రక్రియను పూర్తి చేసుకునేందుకు నెట్సెంటర్ల వెంటపడ్డారు. దీంతో తిరుపతి నగరంలోని ఇంటర్నెట్ సెంటర్లు విద్యార్థులు, తల్లిదండ్రులతో కిటకిటలాడుతున్నాయి. కానీ సర్వర్ స్లోగా ఉండటం, పదినిమిషాల పాటు సర్వర్ పనిచేసి తర్వాత మొరాయించడంతో విద్యార్థులు అవస్థలు వర్ణనాతీతం. గంటల కొద్ది నెటెసెంటర్లలో వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి సర్వర్ సమస్య రాకుండా చూడాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## బీసీ సెల్ అధ్యక్షుడుశంకర్ యాదవ్ జన్మదినవేడుకలు

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరిమండలంవై ఎస్ ఆర్ సిపి బిసి సెల్ అధ్యక్షులు శంకర యాదవ్ జన్మదిన వేడుకలను ఘనంగా



నిర్వహించారు. శానంబట్ల శంకర్ యాదవ్ స్నేహితులు, వైఎస్సార్ సిపి నాయకులు, జన్మదిన వేడుకలను చంద్రగి రిలో ఘనంగా నిర్వహించారు. శంకర్ యాదవ్ నిండు నూరేళ్లు, అష్టైశ్వర్యాలతో,సుఖ సంతోషాలతో, ఆరోగ్యవంతు డిగా జరుపుకోవాలని, ఆ భగవంతుడు శంకర్ యాదవ్ కు అన్నివిధాలా మంచి జరిగే విధంగా చూడాలని కోరుకున్నామన్నారు.ఈ కార్యక్రమంలో చంద్రగిరి మండలం వైస్ ఎంపీపీ బొజ్జ వెంకటరత్నం,ఎంపీటీసీలు దెయ్యాలమాధవరెడ్డి,బుల్లెట్ చంద్రమౌళి రెడ్డి, చంద్రగిరి మండల వైఎస్సార్ సిపి మాజీ అధ్యక్షులు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్ మస్తాన్,పానేటి చెంగల్రాయులు,మోహన్ రెడ్డి,రహీమ్, తదితరులు పాల్గొన్నారు.

## పలమనేరు నియోజకవర్గంలో రెడ్డి అభ్యుదయ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గంను ఏర్పాటు



**పలమనేరు మేజర్ న్యూస్:** పలమనేరు నియోజకవర్గంలో రెడ్డి అభ్యుదయ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటు చేయడం జరిగినది. అందులో భాగంగా నియోజక వర్గ రెడ్డి కుటుంబ సభ్యులు అందరూ పలమనేరు లైన్స్ క్లబ్ లో సమావేశమై ఏకగ్రీవంగా అధ్యక్ష కార్యదర్శులును ఎన్నుకోవడం జరిగినది.రెడ్ల అభ్యుదయం కోసం వారి సంక్షేమం కోసం అభివృద్ధి కోసం నూతన కార్యవర్గం పనిచేస్తుందని రెడ్డి సోదరులందరూ ఆకాంక్షించారు.నూతన కార్యవర్గం లో అధ్యక్షులు :ఏ.జయరాంరెడ్డి ( పెద్దవెలుగుటూరు ), ఉపాధ్యక్షులు :రవిచంద్ర రెడ్డి (కీలపట్ల ), చంద్రారెడ్డి (వి. కోట సి.ఎల్లగరం), జనరల్ సెక్రటరీ :వెంకటముని రెడ్డి (నక్కపల్లి), జాయింట్ సెక్రటరీ:)వేమారెడ్డి (ముదరంపల్లి), గంగాధర్ రెడ్డి ( తాతిరెడ్డిపల్లి ), కోశాధికారి: ఎన్. ప్రతాప్ రెడ్డి ( ఏడూరు), పిఆర్ఓ ఎన్. శీనురెడ్డి (జరవారిపల్లి), వి మంజునాథ్ రెడ్డి (కంచిరెడ్డిపల్లి), అడ్వైజర్:)బి ఎం కిషోర్ గౌడు ( బైరెడ్డిపల్లి), ఆర్.అమరనాథ రెడ్డి (గంగవరం), మల్లీశ్వర్ రెడ్డి (కాప్పల్లి), గౌరవ అధ్యక్షులు : ఎస్. నాగరాజ రెడ్డి ( సళ్ళమడుగు), రవి కుమార్ రెడ్డి (ఇల్లూరు) వీరితో పాటు 25మంది ఎగ్జిక్యూటివ్ కమిటీ గా ఎన్నికైనరు.కార్యవర్గ సభ్యులు అందరూ శక్తి వంచన లేకుండా రెడ్డి అభ్యుదయానికి పని చేస్తామని తెలిపినారు. వీరికి పలువురు రెడ్డి సోదరులు అభినందనలు తెలిపినారు.

# అన్ని ఎంపీఎఫ్ సి గోడౌన్లలో మౌలిక వసతుల కల్పించడం జరుగుతుంది

**- జిల్లాలో 30,500 మెట్రిక్ టన్నుల వేరుశనగ విత్తనాలు పంపిణీ చేయడం జరిగింది**

**- జిల్లాలో రైతులకు సరిపడే ఎరువులు సిద్ధంగా ఉన్నాయి.**

**- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**



**చిత్తూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** అన్ని ఎంపిఎఫ్ సి గోడౌన్ ఐదు రోజుల లోపల మౌలిక వసతుల కల్పించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ మీటింగ్ హాల్ నందు జిల్లా కోపరేటివ్ డెవలప్మెంట్ కమిటీ ఆధ్వర్యంలో గోడౌన్లను వినియోగంలోకి తీసుకురావడానికి చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ విద్యాధరి, జిల్లా సహకార అధికారి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూచిత్తూరు జిల్లాలో ఎం పి ఎఫ్ సి గోదాముల మొదటి దశలో మంజూరు చేయబడిన 40 గోదాముల్లో, ఇప్పటివరకు 27 గోదాముల నిర్మాణం పూర్తయింది. మిగిలిన 13 గోదాముల్లో,4 గోదాములు నిర్మాణంలో ఉన్నాయని,9 గోదాములకు ఇంకా పనులు ప్రారంభం కాలేదు, వివిధ కారణాల వల్ల10 గోదాములకు రవాణా వాహనాల రాకపోకలకు రహదారి అభివృద్ధి లేదా విస్తరణ అవసరమని,పూర్తయిన 27 గోదాములన్నింటికీ నీరు మరియు విద్యుత్ సౌకర్యము ఐదు రోజు లోపల పూర్తిచేయడంజరుగుతుందని తెలిపారు. పంటలు సాగును బట్టి రైతు సేవ కేంద్రాలలో ఎరువుల అందుబాటులో ఉంచడం జరుగుతుంది, జిల్లాలోని సహకార సంఘాల ద్వారా పెట్రోల్ బంకులు, పి ఎం జన ఔషధ కేంద్రాలు ఏర్పాటు చేయడానికి చర్యలు చేపట్టాలని తెలిపారు. చిత్తూరు, జీడి నెల్లూరు, పలమనేర్, చౌటుగుంట ఏరియా ఆసుపత్రులలో ఈ కేంద్రాలు ఏర్పాటు చేయడానికి చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ నేతల సిండికేట్ తోనే మామిడి రైతులకు ఇబ్బందులు

– ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్.మునిరత్నం



**కుప్పం,మేజర్ న్యూస్:** వైసీపీ నేతలు, వారి సానుభూతిపరుల యాజమాన్యంలోని పల్ప్ ఫ్యాక్టరీలు సిండికేట్‌గా ఏర్పడి మామిడి రైతులను ఇబ్బంది పెడుతుంటే, పరిస్థితిని రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకునేందుకు జగన్ రెడ్డి కుట్రలు చేస్తున్నారని ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్.మునిరత్నం ఆగ్రహం వ్యక్తం చేశారు.కుప్పం టీడీపీ కార్యాలయంలో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలోని ప్రస్తుత కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం ఎంతగానో కృషి చేస్తున్నప్పటికీ వైసీపీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఓర్వలేక వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి, ఆ పార్టీ నాయకులు ప్రజలను తప్పుదారి పట్టించేందుకు అబద్ధాలతో తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు.సమాజమే దేవాలయం – ప్రజలే దేవుళ్ళు అనే సిద్ధాంతాన్ని తుచ తప్పకుండా పాటిస్తూ, సంక్షేమం మరియు అభివృద్ధి ప్రాథమిక అంశాలుగా పరిపాలించే తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఎల్లప్పుడూ పేదలకు అండగా ఉంటుందని తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్.మునిరత్నం, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి, కడ సలహా మండలి సభ్యులు డాక్టర్ సురేష్ పేర్కొన్నారు.‘గత వైసీపీ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని తీవ్రంగా నిర్లక్ష్యం చేసిందే కాక..కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తుంటే వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోందనీ ఆగ్రహం వ్యక్తం చేశారు.వైసీపీ నాయకులతో సత్సంబంధాలు కలిగిన పీఎల్ఆర్ ఫుడ్స్, సీజీఆర్ ఫుడ్స్, టాసా, సన్నిధి వంటి కంపెనీలు రైతుల నుంచి కిలో చాలా తక్కువ ధర కు మామిడిని కొనుగోలు చేస్తున్నాయని..ఇది ప్రభుత్వం నిర్దేశించిన ధర కన్నా తక్కువ. వైసీపీ నాయకులు సిండికేట్‌గా ఏర్పడి మామిడి రైతుల కష్టాన్ని దోచుకుంటున్నారు’ అని అన్నారు.మామిడి రైతుల నష్టాలను తగ్గించేందుకు కూటమి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందని వారు పేర్కొన్నారు. మామిడి పల్ప్‌పై 12% జీఎస్టీని పూర్తిగా తొలగించాలని, పండ్ల రసాల ఆధారిత జ్యూస్‌లపై జీఎస్టీని 12% నుండి 5%కు తగ్గించాలని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రికి లేఖ రాసినట్లు ఆయన తెలిపారు. గతంలో వైసీపీ ప్రభుత్వం ఈ అంశాన్ని కేంద్రం దృష్టికి తీసుకురాకపోవడంతో రైతులు నష్టపోయారని, కానీ ప్రస్తుత ప్రభుత్వం రైతులకు అన్ని విధాలుగా అండగా నిలుస్తోందని ఆయన వివరించారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో మద్దతు ధర లేకపోవడం, సబ్సిడీలు అందకపోవడం వల్ల వేలాది రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయారని ఆయన గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి, కడ సలహా మండలి సభ్యులు డాక్టర్ సురేష్ బాబు,తెలుగుదేశం పార్టీ నాయకులు,టీటీడీ బోర్డు మెంబర్ వైద్యం శాంతారాం,మండల పార్టీ అధ్యక్షులు ప్రేమ్ కుమార్, రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహణ కార్యదర్శి చెక్కునత్తం మణి,జెకె సంతోష్,రామచంద్ర ( వేడి ), మహేంద్ర,వసంతమ్మ , రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# చిత్తూరు ఎమ్మెల్యే గురజాలకు సన్మానం ట్రాఫిక్ సిఐ నిత్యబాబు

చిత్తూరు అర్బన్ :చిత్తూరు ఫారెస్ట్ రోడ్డులో 2024 నవంబర్ 16 న రోడ్డు ప్రమాదంలో బీవీ రెడ్డి పాఠశాలకు చెందిన విద్యార్థి మరణించిన విషయం విధితమే.ఈ సందర్భంగా చలించిన చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ పీ.వీ.కే.ఎన్ నుంచి కలెక్టర్ బంగ్లా వరకు వెంటనే వెడల్పైన నూతన రోడ్డు నిర్మాణం చేపట్టారు. ఈ నేపథ్యంలో సోమవారం సీఐ నిత్య బాబు, మృతుని కుటుంబ సభ్యులు, పాఠశాల యాజమాన్యం సిబ్బంది ఎమ్మెల్యేను సన్మానించారు.

